నైతికములు

ముక్తేశ్వర శతకము

13660

వేగుచుక్క ఆధ్యాత్మిక గ్రంథమాల

౧-౯ సంపుటము

౨౫.

౧౧ పుష్పము

సుప్రకాశచంద్రము

అక్కా ప్రాణార్థ వల్లభ

యమ్. ఆంజనేయులు బి. ఏ., బి. యల్.

గారి ప్రకాశకత్వమునందే ముద్రింపబడినది.

గ్రంథకర్త: శాస్త్రి, సుబ్బారావు.

వ ర్ష ౧ ౨ ౫

1925.

ముద్రణ—౦

ఓమ్

నిగమార్థ చంద్రోదయ గ్రంథమాల

4-వ కిరణము

సుప్రకాశ శతకము

బళ్ళారి
హైకోర్టు వకీలు
యస్. ఆంజనేయులు, బి. ఏ., బి. యల్.,
గారి ద్రవ్యసహాయముచే ముద్రింపబడినది.

ధర్మవరము
రాప్తాటి సుబ్బదాసు
సంపాదకీయుడు.

1925.

రు 0—4—0

పినాకినీ ప్రెస్, అనంతపురము.

విజ్ఞప్తి

మహాశయులారా!

ఆంధ్రభాషాభ్యసనకాలమునుండియు నాకు తద్భాషా రచనాభిలాష యుండుటచేత నా 12-13 వ యేటనే నాటక సమాజముల కాంధ్రనాటకములఁ గొన్నిటిని రచించి యొసఁగితిని. కాని తన్నాటకసమాజములు, గ్రంథకర్తలు నాటకశీలకమగు ముఖ్యపాత్రల ధరించి యభినయించిన సమాజమునకు గ్రంథప్రకాశస్వత్వమునకును వచ్చునగుచుండునని నను నిర్బంధించుటచే వారియభిమత మప్పటిలోఁ దీర్చవలసినవాడనైతిని, నా యిరువది వర్షములఁ బ్రాయమున స్వగ్రామమునను కాసి కడప మండలమందలి మంగళగిరి శ్రీ శారదా మనోవినోదినీ, నాటకసమాజమును శ్రీ సురభి చెన్నారెడ్డిగారి ప్రోత్సాహమున స్థాపించి వారి వేడికోలు ననుసరించి అభినవ చిత్రాంగి, విలాసము! సత్యహరిశ్చంద్ర, పాండవాజ్ఞాతవాసము, శాకుంతలము, స్త్రీసాహసము, ఏకాదశీమాహాత్మ్యము, ధ్రువచరిత్రము, జయదేవచరిత్రము నను నాటకముల రచించి యందలి ముఖ్యపాత్రలధరించి ఖేలన మొనరించుటయే గాక, తత్సమాజమున కధ్యక్షుఁడుగా నుండి కొంతకాలముండుటవలనను నాచే రచింపఁబడిన నాటకముల నచ్చొత్తించిన యితరులా నాటకములను ప్రదర్శించిన తమరాబడి క్షీణించునని సమాజమువారు చింతించినందునను యీ నాటకముల నచ్చొత్తించి యాంధ్రలోకమున కర్పింపఁ జాలక పోతిని.

నాటకాభినయములందుఁ గ్రమముగా నాకుఁగల యభిరుచి క్షీణించి ఇహపరములకు సాధనభూతమగు హరికథా కాలక్షేపమున కనుకూలమగుటచే తత్సాధనాభిలాషకలిత్వము, నించుక వార విడచితిని. కాని 1922 సంవత్సరము మేనెల 2 తేదీన నాద్వితీయ భార్య రోగగ్రస్తయై ఈశ్వరప్రార్థన కనువగు మంగళహారతి నాకొకటి రచించి యిమ్మని ప్రార్థింప. వల్లెయని నామె యభీష్ట మీడేర్ప పరమేశ్వర శతకమును రచించుచుండ తన్మధ్యమున నే యామె తనయములఁబాసి దివికి చనెను. ప్రారంభించిన కార్యము మధ్యలో విడచుట ధర్మముగాదని వెంటనే శతకమును పూర్తించితిని. అప్పటినుం

డియు మరల కవనమున నాకు మిక్కిలి పట్టుదలగలుగుటచే, మరల సుప్రకాశ్యమగు మకుటముతో నీ శతకమును రచించితిని.

ఆంధ్రభాషామతల్లి యనుత్తమమును యమూన మూర్తి యలంకారముచే విలసిల్లు నీ కాలమున సల్పజ్ఞుండనగు నేనీ శాస్త్రమును రచించుట సిగ్గులచేటైయున్నను నా మాతృదేవతయు నను గారాబముగ బెంచిన సోదరీమణియు, ప్రియురాలగు అర్ధాంగినియు వెంట వెంటనే గతించుటయు ఆ దుఃఖానల మెక్కుడయ్యెడి నన్నలమికొనటయు, తన్నివారణార్థము అస్థిరమగు నీ ప్రపంచ సుఖముల నాశింపక శతవిషాణమువంటి బాంధవ్యముల నమ్మక, ఈశ్వరారాధనకు గడంగుము" యని ఆత్మ బోధయగుటయు నీ శతక రచనమునకు గట్టి పట్టుదల సమకూరెను.

ఏమికాల మహిమమో ప్రపంచమున దినదినమును నూతనరోగములుద్భవించి ప్రజల ననేక విధముల కష్టపెట్టుచుండుటచేత యెంతటి చికిత్సకైనను రాజయక్ష్మ భగంధర హృద్రోగాలు సమయకుండుటచేతను అథవా యించుక నమసించినట్లు గన్పట్టినను అవి ధనికులకు సాధ్యమగుటచేత, అగతికులకును దీనులకును నిన్నిరోగములు సులభముగా బోవుమార్గమును యోచించి సది ప్రకృతి చికిత్సయే యమృత తుల్యమని గొప్పవైద్య శిఖామణులు నిర్ణయించిన మేరకును నాయనుభవమును బట్టియూ సత్యమని నిశ్చయించి ప్రకృతి చికిత్సాశాలను శ్రీహరయోగాశ్రమమున నెలకొల్పి నా చికిత్సకు వలయు నుపకరణముల సేకరించుటకు నా కీశ్వరుడొసగిన హరికథా రూపకళకెత్తి కొంతవరకు వినియోగించుచుండుటవలన నీ శతకము నింతవరకు ముద్రింపింపఁ జాలకపోతిని.

కొంతకాలము పనికుదురుగా నుండుటచే తత్సంబంధమగు నొక వ్యాజ్యము బళ్ళారికోర్టున నాపై నొక వ్యాపారి తెచ్చెను, ఆయుభయాగ విచారణ దినమునకు ముందుగానే నీ శతకమును వెంటగొని బళ్ళారికి వెళ్ళి హైకోర్టు వకీలును సువ్యాదులును దేశహితైక కార్యాచరంధరులును, స్వమత సంస్కరణా యత్తచిత్తులును, నాకత్యంత మి

మిత్రులగు శ్రీయుత శృంగిణీవోలు ఆంజనేయులు బి. ఏ., బి. యల్. గారి గృహమున బసచేసి యొకనాడు ప్రసంగవశమున నీ గ్రంథమును గూర్చి సూచింప, వారును వారిధర్మపత్నియు సాధ్వీశిరోరత్నమగు శ్రీమతి రంగనాయకమ్మ గారును శతకమునందలి కొన్ని పద్యముల చదివింపించి విని యానందించి సంతోషమున నీ శతక ముద్రణా వ్యయమును తాము భరించుటకు సమ్మతించుటయేగాక నాపై తాబడిన యభియోగమును మాటమాత్రమున తేలఁగొట్టిరి. అట్టి యుదారదంపతులకా సుప్రకాశుఁడే చిరతరాయురారోగ్యంబులఁ బ్రసాదించు గాక!

ఈ గ్రంథమునఁ గల వ్యాకరణదోషముల సవరింపఁ గోరగా ప్రస్తుతము కల్యాణ దుర్గమున, బోర్డుమాధ్యమిక పాఠశాలాంధ్ర పండితులుగానుండు బ్రహ్మశ్రీ నాగసముద్రము టి. రంగాచార్యులుగారును నాకత్యంత ప్రియ స్నేహితుఁడును గుత్తి కోడూరు క్రైస్తవ పాఠశాలాంధ్ర పండితుఁడునగు, బ్రహ్మశ్రీ కృష్ణశర్మగారును తమకుఁగల యవసర కార్యములటుంచి గ్రంధమును సవరించి ముద్రణమునకు నన్ను ద్వరపెట్టిరి. వీరలు నాకు తోడ్పడి నన్ను బ్రోత్సహించి నందులకు మిక్కిలి కృతజ్ఞతను దెలుపుచున్నాను.

మతవివక్షతలేనందులకును సర్వులఁ బఠించుట కనువగు నటులను యోచించి "సుప్రకాశా" యను మకుటమిడితిని. నీ శతకము కేవల పండితాదరణమునకు పాత్రిత గాకున్నను పామరులును, అక్షర జ్ఞాన విహీనులగువారి యుపయోగమునకైన మార్గదర్శి యగునని దలచి నీ గ్రంథము రచించితిని. ఇందలి తప్పులున్న దెలియజేసిన విజ్ఞులకు వందన శతము లర్పించి ముందు ముద్రణమున సరిదిద్దుకొందునని సహృదయులను కేలుమోడ్చి ప్రార్థించుచున్నాడను.

ఇట్లు,

రాపాటి సుబ్బదాసు.

దేశదాసుడు.

తప్పు		ఒప్పు	
పేరాసంఖ్య		పద్యసంఖ్య	
5	భూతబులు	8	భూతంబుల
6	తేరన	9	తేరను
6	కిరచరణంబులు	10	కరచరణంబులు
7	నట్టిపడెడు	11	నుట్టిపడెడు
7	పడ్రిప్రోపేత	11	పడ్రిసోపేత
7	సుధన్వాకు	12	సుధన్వుడు
8	యువన	14	యువ్వన
9	విలసు	15	నలసు
10	తామసిచి	16	తామసించి
10	యగున	17	యగును
10	పేనంబొప్పు	18	ఫేనంబొప్పు
15	గరగసంబు	27	కరగసంబు
20	స్వర్ణకారకవస్త్రి	35	స్వర్ణకారాది
20	జనుల	35	ఖనుల
22	చంచల	38	చంచలి
24	బలశిశుపాలుడె	42	ఖలశిశుపాలుడె
24	దివ్యచంద	42	దివ్యచరిత
26	నిరగుపారగు	45	నిఱుగుపాఱుగు
34	నేత్రిద్వయంబుగా	60	నేత్రద్వయంబుగా
38	నిర్వాచార	67	నిర్వికార
39	మత్యంబు	68	ముత్యంబు

39 అఖల	68 అఖిల
39 నీరధిముదల	69 నీరధి ముందళ్ళ
39 నూట	70 నూనుట
41 నశంబు	72 నసిశంబు
42 నన్నక	74 నన్నిక
42 బిలివు	74 భిల్వింపు
42 లనభవించియు	75 లనుభవించియు
44 నీరేజబు	78 నీరేజంబు
50 పరణియాం్రడు	89 సరణియాం్రడు
50 మనంబును బుద్ధి	89 మనంబున బుద్ధి
52 విశ్వాసములు	92 విశ్వాసములు
54 గూడకుండి నన్న	96 గూడకుండెడి నిన్న
55 యెప్పుడేంచుమవసి	98 యెప్పుడింపు నివసి
59 శరశిపు	105 శరదిందు
59 కన్నుతిగిచెట్లు	105 కన్నుతిగిన్నట్లు

పండితాభిప్రాయములు

శ్రీ రామ.

"సుప్రకాశ శతకమను" నీశతకము మన్మిత్రులగు శ్రీ సుబ్బదాస కవిచే రచియింపఁ బడినది. శైలి ధాటి చక్కఁగా నున్నదని గ్రంథమును బఠించువారే యెఱుఁగఁ గలరు. ఈ కాలమునఁ గుక్క గొడుగులవలెఁ బుట్టు వేలకొలఁది పుస్తకములను జదువు నరుచి దీనిఁ జదివి తొలఁగించుకొనవచ్చును.

ఇది గజేంద్ర మోక్షమువలె నిరాకారుఁడని చెప్పఁబడు భగవంతు నుద్దేశించి చెప్పఁబడినది. దీని వలననే కాక యితర వర్ణనములఁ బట్టి చూచినను జన్మముచేఁ గర్మముచే విశిష్టాద్వైతి యైనను భావమున నద్వైతి యని స్పష్టపడు కొన్ని విషయములు చాల రమ్యముగఁ జెప్పఁబడినవి. కొన్ని పద్యములీకవిగారి సహజ సౌజన్యము, నమ్రత, భక్తి, పరోపకార బుద్ధి వ్యక్తీకరించుచున్నవి. ఈ గ్రంథమునే కాక యీయన మఱియుఁ గొన్ని హరికథలు నాటకములు లోనగు గ్రంథముల రచియించి యున్నారు. అవియును ద్వరలో వెలువడి యాంధ్రభాష నలంకరించును గాక.

29—11—24 వాసుదాసుఁడు.

ధర్మవరము "ఆంధ్రవాల్మీకి"

శ్రీ సుప్రకాశమను నీ శతకమును. తత్కర్తయగు సుబ్బదాసుగారి దయచే జూడ గలిగితిని. అసమానములగు నీతుల నతి సులభశైలి నెల్లరకును వ్యక్తమగురీతి పౌరాణిక ప్రామాణ్యముల నిరూపించుచు నీ గ్రంధము విఁగుల శోభిల్లుచున్నది. పరిశుద్ధాస్తిక మతమును బోధించుటయే ప్రాముఖ్యముగా గలిగి దైవ మానవుల చూపుల కందని సూత్రములను కడుంగడు నేర్పున సులభ మార్గమున దెలుపుచున్నది.

గ్రంధకర్తలగు సుబ్బదాసు గారిచేతిలో నాంధ్ర భాష సౌమ్యరీతుల విలసిల్లి చదివినంతనే చవులొల్కునాకృతుల మూర్తీభవింప చేయుచున్నదని చెప్పుట నతిశయోక్తి కానేరదు.

ఇట్లు

పుల్లంపేట — ఎం. వెంకటస్వామినాయుడు,

11—5—24 — సబ్ రిజిస్ట్రార్.

శ్రీమతే రామానుజాయనమః

శ్రీమతే నిగమాంత మహాదేశికాయనమః॥

శా॥ వరకవితా వితానభవ, వాగ్విభవప్రతిభా ప్రభావమే
దురులగు సత్కవీంద్రులకు, దోడ్పడు. నాశుభవాణి
వాణి సంభరిత కుతూహలాప్తి వెస, బారి మనోహ
రలీల సుబ్బదా। సిరువుగనున్నచోట రసియెంతయు
పేర్కొ వరించె నీశతకా।

మ॥ పద లాలిత్యము నర్థగౌరవము భూ, వ్యాజాలి సంద
ర్భసం। పదబోధకుండగ జిక్కబట్టి సరణి, బాటించి
సచ్ఛైలి నొప్పిదమౌ రీతి నమర్చ సుబ్బకవి జెప్పెన్
దప్పు లేకుండ నొంబది యార్వన్నె బసిండి చాయ నె
గడెఁ పద్య ప్రభావైఖరుల్॥

కం॥ ఎఱుగుదు నీతని మనుగడ।
నెఱుఁగుదు విద్యా ప్రచార, మెరుగుదు సుగుణం
బెఱుగుదు నింతటి వాడను।
నెఱసు గొలుఁగ దెన్నడైన, నిప్పగు గంటెన్॥

తే॥ గీ॥ నిర్మల జ్ఞాన వైరాగ్య, నిష్ఠ నెలమి।
భక్తిభావంబుతో నిందు, బాడఁ గొనియె।
నార్ష పద్ధతి శాశ్వత్య, మనుకరించె।
గాన పఠనీయ్యమిదిఁ మోక్ష, కాముకులకు॥

శ్లో॥ వరరుచిరం సరసవరం కరుణారస పూరితంచ మధు
రతరం। వరసుప్రకాశ శతకం రచిత మిదం సుబ్బదా
స వరకవినా॥

శ్లో॥ దత్త్వాయుశ్శ్రీర్యశో దార్ఢ్యమవ్యయం సుఖమంజ
సా। పాయాస్త్రామ్ సుబ్బదాసాఖ్య మిందిరా నంద
నందనా॥

ఇతి.

మాడభూషణం వెంకట నృసింహాచార్యః
అభినవ భారత శిఖామణి

23—8—23 బడకాయలపల్లె.

తే॥ గీ॥ సుప్రకాశశతక, సుపథ వాక్యంబుల।
తత్త్వ సారమెల్ల, దగ నిమిడ్చి।
భక్తి ముక్తి దారి, ప్రకటింప జేసెను।
సుబ్బదాస యోగి, సులభముగను॥

సీ॥ నాటకంబుల వ్రాసి, నవ్య నాట్యాలోక
నటనంబులకు నీతి, నాటగొల్పి।
పరగ నాయుర్వేద, ప్రకృతి స్నానోపథ
పద్ధతిచే రుజల్, బాయ జేసి।
హరికథా నెపమున, నాస్తేయ భావముల్
ప్రకటించి భక్తిని, పాదుగొల్పి।
వేద వేదాంతార్థ, విషయంబు లెల్లను
సుప్రకాశము చేత, సొంది దెల్పి।

తే॥ గీ॥ ఇట్టి విధముల లోకుల, కింపు సొంపు।
నింప భరత మాతను, నేర్పు మీర
సేవ జేసెను భక్తునీ, సుబ్బదాసు।
యోగ క్షేమంబు లొసగూర్చు, యోగి విభుడు॥

కం॥ లాలితపద వాక్చతురత।
హేలాగతి తత్త్వశాస్త్ర, మెఱిగించుసుధీ।
శాలి యగు సుబ్బ దాసులు
నోలి ప్రశంసార్హు లగుట, లోకమె యెరుగున్॥
కం॥ కే. కోటిరెడ్డి నాముడ।
శ్రీకర సొంపల్లె వాసి, చిరమిత్రుడన।

స్తోత్రమగు సుప్రకాశము।
ప్రాకృత పద్యత్రియంబు బంపితి గొనుమా॥

సోమపాళ్యం.

క౦॥ శ్రీరామా హృత్పంకజ
సూరుడ ఃశంబు సకల శుభములనిడి తాఁ
గారుణ్యంబున సుగుణా
ధారుస ... సుబ్బదాస సమాఖ్యా॥

ఉ. వింటిఁ ద్వదీయ క్రమనస విస్తృత విష్ణు కథల్ బు
ధేంద్ర నేగంటి భవస్ఫీతనగు, గంధమణి శ
తపద్య పూరితం। బూటిని నిన్నుఁగూడి హితము
ప్పగఁ గొన్ని దినంబులాయె! నీ। వంటి యఖండ భ
క్తునను, భారత పుత్రుఁడుఁగల్గు నే ధరణి॥

సీ॥ దేశ దురాచార, నాశ సదుపదేశ
మొప్పు లొక్కెడిసనొ, కొక్కచోటఁ
వేదాంత సువిచార, విమలభావంబుల
నుగ్గడించెడిసనొ, కొక్కచోట
బరమేశ సద్భక్తివచలంజేసెడి కీర్తి
నోత్కరములరెనొ, కొక్కచోట
ప్రాకృత జన నానావిధభేదసూచన
లొగి వెల్గుచుండె నొ, కొక్కచోటఁ॥

గీ॥ నార! నీ సుప్రకాశ శ, తాఖ్యఁ గ్రాలు
గ్రంథ రత్నంబు మన దేశ రక్షకంబు
పలుగనియ్యది ప్రజలకు భద్రదంబు
గాంచ నాకెంతొ మిగుల మా? ఘన ముదంబు!

ఇట్లు

17—5—24 భవద్విధేయుడు.

రైల్వే, కోడూరు. వేదము, వెంకట కృష్ణశర్మ.

శా॥ రాష్ట్రీయుడు సుబ్బదాసు మహితా రంభంబుగా
జేసె సం। తృప్తిం జెందఁగ సుప్రకాశ శతకం, బిం
దుండు తత్త్వంబుచే। క్లిష్టంబయ్యె కవిత్వ సార్థకత
యెం, తేలోక సంస్కారమున్। ప్రస్తంబయ్యె నటం
చు నమ్మెదను సం, భావ్యంబులౌ నీతులన్॥

చ॥ పరమగు వస్తు వీకృతిని, వర్ణితమైనది యెల్ల వారికిన్।
పరసవిధిం గనందగెన, సారము హిందు జనీయ నీతి
సుం। దరమగు మాతృభాషయ ప్ర, ధానముగాఁగ
గృహీతమౌర! యీ। నరుడు కృతార్థుడన్న వచనం
బున కెందు విఘాత ముండునే॥

ఇట్లు

కె. వి. నరసింహాచార్యులు
రాజనగరం. వనపర్తి సంస్థానం.
నైజామ్

ఓం తత్సత్

సుప్రకాశ శతకము

సీ॥ శ్రీకరుణారస సింధువాత్సల్యైక
పూర్ణుండవైన నీ పూజ్యయశము।
అణువణువాదిగా నా బ్రహ్మ పర్యంత
మావరించిన నీదు నమిత మహిమ।
నిఖిల జగజ్జాల నిర్మాణమునఁ గదుఁ
బ్రకటితంబైన నీ ప్రాభవంబు।
నిఖిల లోకంబుల నిర్నిద్రశక్తిని
గనుసన్న నడుపు నీ కౌశలంబు॥

తే॥ గీ॥ గాంచి యుప్పొంగి నీ తత్త్వ మెంచిపొగడి।
భక్తితోఁ గాడ మృదుల భావములు పొదల।
శతక మర్పింతు గ్రహియింపు హితమనీష।
సుగుణసంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 1

సీ॥ "ఓమ్నమ" యని వ్రాల్త◆ నోర్మి దిద్దించిన
శేషాద్రి గురునకుఁ◆ జేతులొగ్గి।
సంస్కృతాంధ్రములను◆ శ్రద్ధమై నేర్పిన
వల్లప గురునకు◆ నతులొనర్చి।
లక్షణ గ్రంథంబు◆ లను వచ్చఁజెప్పిన
గుణనిధియగు సుబ్బ◆ గురుని దలఁచి।
ఒనర నాయుర్వేద◆ మును బోధ జేసిన
గొట్లూరు సుబ్బార్య◆ గురుని నెంచి॥
గీ॥ మఱియు వైద్యమును బోధ◆ పఱచి యోగ।
సరణి దెల్పిన గురుసింహ◆ గురుని రామ।
దాస సిద్ధుల మది నెంచి◆ వ్రాసినాఁడ
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుప్రకాశ॥ 2

సీ॥ ఆది కవీశ్వరుం◆ డైన వాల్మీకి శ్రీ
రామ వృత్తము వ్రాసి◆ రహిఁ జెలంగె।
భవభూతి యుత్తర◆ భాగంబు కరుణ చి
ప్పిల నాటకము వ్రాసి◆ పేరు గాంచెఁ।
గవికుల శ్రేష్ఠుఁడౌ◆ కాళి దాసుండు శా
కుంతలంబును వ్రాసి◆ గురుతఁ బొందె।
కవుడు రవీంద్రుడు◆ నుపమాన రహితమౌ
గీతాంజలిని వ్రాసి◆ కీర్తి కెక్కె।
గీ॥ నవుడు నిపుణను నీభక్తు◆ లైన కవులు।
గలరు జగమునఁ దావక◆ కరుణ వడసి।

ధన్యులైనట్టి సుజ్ఞాన ♦ ధనులు ఘనులు।
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ ౩

సీ॥ మాటి మాటికిభక్తి ♦ మాధుర్య ముప్పొంగి
వినువారి మునులఁగా ♦ వింప వలయు।
అర్థమింతట వాక్కు ♦ లం దూరి సభ్యుల
వీనుల విందుఁగా ♦ వింపవలయు।
భావ మింగితముతో ♦ బయట వచ్చొత్తి న
ట్లుఘ్ను ప్రత్యేకలకు మది ♦ నంట వలయు।
రసము స్రవించి మా ♦ నసముఁ జాంచల్యంబు
నడఁచి బంధించి వే ♦ యంగ వలయు।
తే॥ గీ॥ నొక్క మాటిట్లు హరికథ ♦ నొక్క చెప్ప।
మరల వినవేల వినివేఁడు ♦ మాట లేల।
నాఁటి నుండియు నీభక్తి ♦ నాటు కొనదె।
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ ౪

సీ॥ విద్య గల్గిన నేమి ♦ వినయము లేకున్న
ఫణిశీర్షమున మణి ♦ బరఁగునట్లు।
ధనము నుండిననేమి ♦ దానంబు లేకున్న
కాటిలో పువ్వులు ♦ గలిగినట్లు।
చెలువ ముండిననేమి ♦ శీలంబు లేకున్నఁ
బణ్యాంగనకు రూప ♦ మున్నయట్లు।
శౌర్య ముండిననేమి ♦ ధైర్యంబు లేకున్న
పేడికి నధికార ♦ మిచ్చినట్లు।

తే॥ గీ॥ మనుజుఁడై పుట్టినంత నేమాయె నెపుడు।
లాతి వారికి నపకార ముడుగు లేక।
నిశిత సుజ్ఞాని గానివాఁ పశువు గాదె।
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 5

సీ॥ గ్రామ్యముఁ గైతలోఁ గలుపరాదనువారు
గలుపుటే యొప్పని పలుకువారు।
స్వస్వామ్య మడుగక సాగింతు మనువారు
నడిగియే సాధింతు మనెడు వారు
సంస్కారమున జాతి చక్కనౌ ననువారు
చెడు త్రోవఁ బడునని చెప్పువారు।
వర్ణ భేదము లుండ వసతి లేదనువారు
సంకరంబగునని జడియువారు॥

తే॥ గీ॥ ఇన్ని పోటీలలోఁ బడి తన్నుకొనఁగ
నిన్నిటను నీవు చేరియు నిందఁ జాల।
విధ మొనర్చెద విదియేటి విధము తండ్రి।
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 6

సీ॥ వ్యోమ చుంబిత మహోద్భూత హిమశైలమ్ము
భరియించు చున్న యీ భరత మాత।
నర్మదా గంగాది నదుల నెల్లప్పుడు
భరియించు చున్న యీ భరత మాత।
సకల సస్యాఘముల్ ప్రకృతి సౌభాగ్యముల్
భరియించు చున్నయీ భరత మాత।

కనక రత్నముఖుండును ఖని సమూహమ్ముల
　　భరియించు చున్నయీ భరత మాత|

తే॥ గీ॥ దేశములనెల్ల మిన్నగఁ దేజరిలఁగ|
వఱలు చుండెను మున్నిప్డు వాసిలేక|
దుర్భరస్థితి నున్నది దురతి దూర|
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 7

సీ॥ ధర్మ స్వరూపమ్ము ధరణీ తలంబున
　　బహుజన్మ పుణ్య సంప్రాప్తమైన|
మనుజ జన్మంబిది మంచి జ్ఞానోదయం
　　బొందఁ జేసితివయ్య యో మహాత్మ|
జ్ఞాన కర్మేంద్రియ ఘనసూత్ర పరికర
　　సముదయంబునఁ బూర్ణ సౌఖ్య మొసఁగి
పంచభూతంబుల భవ్య మౌ సూర్యచం
　　ద్రాది బ్రహ్మాండ భటాళిఁ గూర్చి॥

తే॥ గీ॥ న్యాయరీతిని నడువ నామ్నాయములను|
దాన మొసఁగిన నీకీర్తిఁ దలఁచి నిన్నుఁ|
గాంచి ధన్యతఁ బొందని ఖలుని బ్రతుకు|
వ్యర్థమని పల్కుదురు బుధావళిజగాన
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 8

సీ॥ నిదుర లేచిన దాది నిదుర బోవుడిదాఁక
　　భవజల నిధిలోన బాధ పడుచు|

వ్యవహార చింతయు◆ వ్యాపారచింతయు
కూర గాయలచింత◆ కూటిచింత।
కొమ్మలపైఁ జింత◆ సొమ్ములపైఁ జింత
సుతులు లేరనుచింత◆ బ్రతుకుచింత।
ధనముపైఁ జింతయు◆ దాయాద చింతయు
పశువులపై చింత◆ పసిడి చింత।
తే॥ గీ॥ ఇన్ని చింతలలోఁబడి◆ తన్నుకొనుచు।
నదియె సుఖమని యెంచు నే◆ నధము డతఁడు।
నిన్ను గానక చచ్చునో◆ కన్నతండ్రి।
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుప్రకాశ॥ 9

సీ॥ ఉపమాన రహితమీ◆ యుర్వి నొక్కని మోము
నీరేజముల మీఱు◆ నేత్రయుగము।
పరికింప నొక్కని◆ పలుకు తేనియ లొల్కు
పలుచాలు కుట్మల◆ పఙ్క్తి గేరుఁ
గాంచ నొక్కని నడ◆ కదురన్యమై తోచఁ
జూడ సంగమ్ములు◆ సొంపు మీఱు।
రమ్యమౌ యొకని యు◆ రంబుఁ గాంచిన యంత
కరచరణంబులు◆ ఘనత మీఱు॥
తే॥ గీ॥ నహహ నీ సృష్టి చిత్రము◆ నరసిజాక్ష।
యిట్టి దట్టిది యని యూహ◆ నెఱుగ లేను।
పొగడఁదరమౌనె నీ శక్తి◆ పూతచరిత।
సుగుణసంభావ్య సర్వేశ◆ సుప్రకాశ॥ 10

సుప్రకాశ శతకము

సీ॥ ఉదయ కాలము నందు ♦ నిదుర మేల్కొనివచ్చి
యొగి తల్లి దండ్రుల ♦ కౌనర మ్రొక్కి
మ్రొక్కియు ష్ణోదక ♦ మున భక్తి నిండారఁ
దాన మాడించియుఁ ♦ దడిసినవొత్తి|
యొత్తి ధౌతంబులౌ ♦ మెత్తని వలువలు
మేనికి నిండుగ ♦ మెలఁగఁ గట్టి|
కట్టియు రసపూర్ణ ♦ నట్టి షడ్రసు దివ్య
పక్వాన్నమేత భో ♦ జన మమర్చి|

గీ॥ ఇచ్చి యాలరంగ్గ తాంబూల ♦ మిచ్చియక్క|
రెసగ మోసగింగ పిత్రుపూజ ♦ నెనయ చేయుఁ|
టడియె సచ్ఛ్రద్ధ మంగరో ♦ యమలకీర్తి|
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 11

సీ॥ తల్లి దండ్రుల పూజఁ ♦ దనరఁ జేసియె కదా
పుండరీకుఁడు స్వర్గ ♦ పురముఁ జేరె|
తల్లి దండ్రి పూజఁ ♦ దనరఁ జేసియె కదా
శాల సుధన్వుఁడు దివ్య ♦ ఫలముఁ బొందె|
తల్లి దండ్రుల పూజఁ ♦ దనరఁ జేసియె కదా
గుహ పుత్త్రుఁడా బ్రహ్మ ♦ పురముఁ జేరె|
తల్లి దండ్రుల పూజఁ ♦ దనరఁ జేసియె కదా
పరశురాముఁడు మహా ♦ భాగుఁడయ్యె|

గీ॥ తల్లి దండ్రుల కెప్పుడు ♦ నల్ల మలరఁ|
బూజఁ జేసెడి వాడెపో ♦ పుత్త్రుఁడవని|

తే॥ గీ॥ మనుజుఁడై పుట్టినంత నేమాయె నెవ్వఁడ|
లాతి వారికి నుపకార లవము లేక|
నిశిత సుజ్ఞాని గానివాఁ పశువు గాదె|
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 5

సీ॥ గ్రామ్యముఁ గైతలోఁ గలుపరాదనువారు
గలుపుటే యొప్పని పలుకువారు|
స్వస్వామ్య మడుగక సాధింతు మనువారు
నడిగియే సాధింతు మనెడు వారు
సంస్కారమున జాతి చక్కనౌ ననువారు
చెడు త్రోవఁ బడునని చెప్పువారు|
వర్ణ భేదము లుండ వసతి లేదనువారు
సాంకరంబగునని జడియువారు॥
తే॥ గీ॥ ఇన్ని పోటీలలోఁ బడి తన్నుకొనఁగ
సన్నుటను నీవు చేరియు నింద్రజాల|
విధ మొనర్చెద విదియేటి విధము తండ్రి|
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 6

సీ॥ వ్యోమ చుంబిత మహోద్భూత హిమశైలమ్ము
భరియించు చున్న యీ భరత మాత|
నర్మదా గంగాది నదుల నెల్లప్పుడు
భరియించు చున్న యీ భరత మాత|
సకల సస్యౌఘముల్ ప్రకృతి సౌభాగ్యముల్
భరియించు చున్న యీ భరత మాత|

కనక రత్నములకుండు ♦ ఖని సమూహమ్ములు
భరియించు చున్నయా ♦ భరత మాత|

తే॥ గీ॥ దేశములనెల్ల మిన్నగ ♦ దేజరిలగ|
వెలుగు చుండెను మున్నిప్డు ♦ వాసిలేక|
దుర్భరస్థితి నున్నది ♦ దురిత దూర|
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 7

సీ॥ ధర్మ స్వరూప యా ♦ ధరణీ తలంబున
బహుజన్మ పుణ్యాల ♦ ప్రాప్తమైన|
మనుజ జన్మంబిడి ♦ మంచి జ్ఞానోదయం
బొందగ జేసితివయ్య ♦ యో మహాత్మ|
జ్ఞాన కర్మేంద్రియ ♦ ఘనసూక్ష్మ పరికర
సముదయంబున బూర్ణ ♦ సౌఖ్య మొసగి
పంచభూత ములు భవ్య ♦ మౌ సూర్యచం
ద్రాది బ్రహ్మాండ ♦ ఘటాళి గూర్చి|

తే॥ గీ॥ న్యాయ రీతిని నడువ నా ♦ మ్నాయములను|
దాన మొసగిన నీకీర్తి ♦ దలచి నిన్ను|
గాంచి ధన్యత బొందని ♦ ఖలుని బ్రతుకు|
వ్యర్థమని పల్కుదురు బుధా ♦ వళి జగాన
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 8

సీ॥ నిదుర లేచిన దాది ♦ నిదుర బోవుటిదాక
భవజలనిధిలోన ♦ బాధ పడుచు|

మోహ తురంగంబు ♦ మురిసి పర్గుచుండ
చింతాగ్ని మిక్కిలి ♦ వెలుగుచుండ॥

గీ॥ ఏమి సుఖమని జనులింక ♦ భ్రమసి చి|
మోక్షమార్గముఁ దెలియక ♦ మరిగుచుందురు|
ఎంత విషయంబులను బొంద ♦ నెంచుచుందురు|
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 16

సీ॥ కోటికిఁ గడియించు ♦ కొన్న వరుండైన
గోచి నైనను వెంటఁ ♦ గొనుచు బోఁడు|
అవనీ ధవుండైన ♦ సంత్యక్తకాలమునందు
నగ్నంబగు దిశి ♦ బగ్గుచుగున|
అంతఁ గన మోహ ♦ సాకారుఁ డైనను
వృద్ధుడు కాకట్టి ♦ వెలయలేఁడు|
వీరుల గెలిచెడు ♦ నీర్ష్య వంతుండైన
సర్వజ్ఞుఁడైన తుద ♦ నీల్గిచచ్చు|

గీ॥ లేశ మేనియు నీదయ ♦ లేక యున్న|
నెట్టివాఁడైన శోభముఁ ♦ నెలయ లేఁడు|
పుడమి నపగత నాముఁడై ♦ పొల్చునయ్య|
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 17

సీ॥ ఆశాసమీరణ ♦ మట్టెట్టు గొట్టగ
దుఃఖఫేనంబెప్డు ♦ తొట్టగిలగ|
మోహతరంగముల్ ♦ మోదుచునుండఁగ

సుఖశీకరంబులు♦ చుట్టుకొనఁగ
సుడిఁబోలు భార్యయు♦ జుట్టి త్రిప్పుచునుండ
సుతనక్రములు బట్టి♦ వెతలఁబెట్ట।
బంధుఃఖళీరముల్♦ బట్టి పీకుచు నుండ
సోదర మీనముల్♦ సుర్కఁ జేయ।
గీ॥ వికట సంసార సాగరం♦ బంతరింప।
తావక ధ్యానమను దృఢ♦ తరణిగాక।
యూర్తునకు దిక్కు వేరెద్ది♦ యప్రమేయ।
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 18
సీ॥ జన్మమెత్తినదాది♦ చచ్చెడు దాఁకను
నల కపోతముమాడ్కి♦ మెలగు వాఁడు।
అసితంబు విషయాదు♦ లాశించి యగ్నిలోఁ
బడిన శలభమట్లు♦ జెడెడు వాఁడు।
తనకున్న దానిలో♦ దానమొసంగక
భ్రమరంబు రీతిని♦ బరగు వాఁడు।
లాతి సతులఁగోరి♦ కేతకీ గర్భస్థ
మట్పదంబుల భాతిఁ♦ జచ్చు వాఁడు।
గీ॥ నీ కృపాపూర్ణ మనమను♦ నిలయమందు।
చోటు గాంచక నీనామ♦ సుధనుఁ గ్రోల।
వలను పడకయుఁ జెడును భూ♦ వలయమందు
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 19
సీ॥ నిర్మలోదక పూర్ణ♦ నిమ్నగా జలములు
దాహంబు నణఁపవే♦ తలఁచి చూడ।

స్రిక్కి నింద్రియవశుండను♦ సూరివంద్య|
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 23

సీ॥ సంసార మనుగొప్ప♦ సంద్రముం దాటంగ
దావక ధ్యానము♦ తరణి గాదె|
కర్మశాత్మకమగు♦ కాననమును గాల్ప
నమల ప్రత్యగ్రూప♦ మగ్ని గాదె|
యజ్ఞానమను గొప్ప♦ యంధకారముం బాప
ప్రజ్ఞానమే రవి♦ ప్రభయు గాదె|
తృష్ణా మహాసర్ప♦ తీవ్రవిషము వోవ
నణురూపుండే తార్క్ష్య♦ మణియుం గాదె|
గీ॥ పాప జలదౌఘముల్ దోల♦ భవ్యమైన|
భవ దుదార సమాఖ్యయే♦ పవనమయ్య|
ఆర్తులకు నీవె దిక్కయ్య♦ యప్రమేయ|
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 24

సీ॥ పగలు జంతువు లెల్లం♦ బనిచేసి యలసిన
నూఱడిల్లగ నిద్ర♦ నొసగినావు|
నిదురించు ప్రాణులం♦ గదిసి యాపదలేక
కాచుచు నెప్పుడు♦ బ్రోచినావు|
తొలి జామునందె వేగ♦ మెలంకువం గలిగింప
నొసంగితి కుక్కుట♦ విసరములను
మాంద్యముం బోంగొట్ట♦ మలయ మారుతమిచ్చి
యొనరంగ స్థైర్యము♦ నొసంగినావు|

గీ॥ శారి కాకీరపిక పాళి॥ యారవముల।
నమిత సంతోష మొసఁగితి॥ వయ్యనీవు।
నీదు మహిమము పొగడంగ॥ నేరనయ్య।
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 25

సీ॥ సద్వస్తు సందోహ॥ సౌందర్యగరిమంబుఁ
నెలమిఁజూడఁగఁ గన్ను॥ లిచ్చితయ్య।
అవ్యక్త మధురంబు॥లైన యారావము
లింపుగ విన వీను॥ లిచ్చితయ్య।
షడ్రసంబుల రుచుల్॥ చవిచూచి తెలియఁగ
నొనరఁగ రసనంబు॥ నొసఁగితయ్య।
ప్రస్ఫుట శీతోష్ణ॥ పద్ధతు లెఱుఁగంగ
నోజఁ ద్వగింద్రియ॥ ముంచితయ్య।
గీ॥ వాసనలఁజూడ నొసఁగితి॥ నాసికయును।
పాప పుణ్య వివేచనా॥ ప్రాప్తి నొసఁగ।
జ్ఞాన మిచ్చితి వయ్య వి॥జ్ఞాన గమ్య।
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 26

సీ॥ చెలువైన యుట్టి నీ॥ సృష్టి విలాసంబు
చూడసి కన్నులు॥ వాడు దోసలు।
నిగమ సంస్తుత్యమౌ॥ నీపేరు నుడువుటఁ
గ్రాలని రసనంబు॥ గరగసంబు।
జ్ఞాన నేత్రంబునఁ॥ గనక నీరూపంబు
పులక మొందని మేను॥ బోదె గాని।

జగతీశుఁడగు నిన్ను♦ సంస్మరింపుట యందు|
బరఁగని యాబుద్ధి♦ పాడు బుద్ధి|
గీ॥ అఖిల లోకంబులను కుక్షి♦యందు నిమిడ్చి|
యొదు నంటక నన్నిటి♦ యందు నిండి|
యులరు నీదగు మహిమను♦ దెలియునట్టి|
యోగి జన్మము జన్మమే♦ యోగివంద్య|
సుగుణసంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 27

సీ॥ కసవు మెక్కుచుఁగాన♦ వసియించు మృగముల
కరుణఁబూనక చంపుఁ♦ గఠినుఁడొకఁడు|
ఫల భక్షణముఁజేసి♦ వ బెరుగు పక్షుల
నదయుఁడై కడతేర్చు♦ నల్పుఁడొకఁడు|
పుష్కరంపు మునికిఁ♦ బోగొట్టు మీలను
వల వైచి చంపును♦ తులువ యొకఁడు|
వరిగడ్డిఁదిని పయో♦ వర్షంబుఁ గురియించి
జనులఁబ్రోచెడు గోవుఁ♦ జంపు నొకఁడు|
గీ॥ కటా కటా! వీరి హృదయముల్♦ కఠిన శిలలు|
జగతి నిట్టి దురాత్ములు♦ చాఁగలరు|
వీరి నెట్టు లడంచెదో♦ వేద వేద్య!
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 28

సీ॥ భార్య యున్నఁబటంచుఁ♦ బడి యేడ్చుచుండఁగ
వేశ్యా గృహముఁ జూచ్చి♦ వెడలువాని|

జాతుల వధమాన్పి ♦ చందముఁ దలఁపక
చేఁపల గుత్తులఁ ♦ చేయు వాని।
ఆఁడు బిడ్డానమ్మ ♦ గోడు దలంపక
సంఘ సంస్కారణంబుఁ ♦ జాటు వాని
భారతీయులు చాల ♦ బాధ లందుచునుండఁ
గల్లు పాటలఁ బాడ ♦ వెళ్ళువాఁ।

గీ॥ కష్ట పేరల నొకఁ చెంపఁ ♦ గొట్టి వంచి।
మార్గమ్ము జూపి బుద్ధిని ♦ మాఱఁ జేసి।
దేశభక్తులఁ జేయు మో ♦ దేవదేవ॥
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥

సీ॥ ఆత్మయే యిష్టియు ♦ నాలోచనం బగ్ని।
ఇధ్మంబు దేహము ♦ హింస దమము।
వేది వక్షంబును ♦ వెండ్రుక లాకుశ
లమరఁగ శిఖయును ♦ యజ్ఞభూమి।
ఆజ్యంబు కామము ♦ సమిత కోపము పశు
వగు హృదయమున యూప ♦ మగు నటంచు।
శమ విధానంబు ప్ర ♦ శస్త దక్షిణాయును
ఋత్విజులై యొప్ప ♦ నింద్రియములు।

గీ॥ ఆ పురోడాశమును యుష్మ ♦ దైక్య మగును।
అనుచు స్మృతి పల్కుచుండుట, నరయ లేక।
హింస గావింత్రు నవమని ♦ హంసరూప।
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 30

సీ॥ ఫేణి లాడు జిలేబి♦ పిండి కుడుములును
పాల హోళిగ లాది♦ భక్ష్యతతియు।
కడురుచికరములౌ♦ కడప పిషాణంపు
యాదృచ్ఛికంపు శాల్యన్న తతియు।
కందనంగలు పొట్లు♦ కాకరకాయలు
చాల రీతులు గల♦ శాకతతులు।
అనటి ఫలంబులు♦ నామ్ర ఫలంబులు
పనస ఫలములాది♦ పండ్లవితతి

గీ॥ ధరణి నుండఁగ వీనిని♦ నరులు విడిచి
మాంసమును మెక్కుచుందురు, హింసయనక
వారిజఠరము లెట్టివో♦ పరమ పురుష!
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ ౫1

సీ॥ కూటికై బీదలు♦ కుయ్యోడుచుండగ
మూఁడు పూటలుఁ దిని♦ మురియు టెట్లు।
వసియింప బీదకు♦ వసతి లేకుండఁగ
మేడలపై నుండి♦ మెలఁగు టెట్లు।
మఱుపుట్టమును లేక♦ నిరుపేద లుండఁగ
ఘనదుకూలము లను♦ గట్టు టెట్లు।
దుమ్ములోఁ దమ్ములు♦ దొరలుచు నుండఁగ
పట్టు మెత్తల మీఁద♦ బండు టెట్లు॥

గీ॥ అకట! జగమందు బీదల♦ యార్తనాద!

ములు వినఁ బఱచునేరడఁగ • మాధురీతి|
చూడనేరను నీయందఁ • జొత్తునయ్య|
సుగుణ సంభావ్య సర్వేశ • సుప్రకాశ॥ 32

సీ॥ అగతికులకు నింత • యన్న మొసఁగరు గాని
లవాని కిత్తురు • కాంచనంబు|
తలి దండ్రులకు సేవ • దనరఁజేయరు గాని
సాని స్త్రీలకు పూజ సలుపఁగలరు|
కలు పేదకు నొకింత • నేల నియ్యరు గాని
కృపా దాన మిత్తురు • గేహకేలమి|
గోనాశనంబొందు • భావ మెంచరు గాని
మొద్దుబసవుఁ గాంచి • మొక్కుచుండ్రు॥

గీ॥ ధరణిఁ దలపోయ రీ సూక్ష్మ • ధర్మములను
కుటిల వర్తను లజ్ఞాన • పటిమచేత|
వారు వొందరు నీదగు • భూరి కృపను|
సుగుణసంభావ్య సర్వేశ • సుప్రకాశ॥ 33

సీ॥ మానసమా నీకు • ధ్యానంబు చాలించి
కనులు విచ్చి జగంబుఁ • గాంచు మిట్లు
పొట్ట కూటికి రాలు • గొట్టి వీధిని దుమ్ము
గ్రిమ్మ మాసిన గుడ్డఁ • గట్టె నతఁడు|
ఎండ వానల కోర్చి • కొండ కట్టెలు దెచ్చి
గంజిచే నొక పూటఁ • గడపె నితఁడు|

భూమిని దున్ని ప్రజకు భోజ్య వస్తువు లిచ్చి
తులసి యానుబలిఁ గ్రోలు నకట యుతఁడు।

గీ॥ ఇటుల గష్టించుచుండఁగ నిట్టి జనులు
మా త్రికై దోసి లోగ్గను ముందు వీరి।
యుమమూడఁగింప దేవుని నడిగికొనుము
సుగుణసంభావ్య సర్వేశ సుప్రకాశ॥ ౩౪

సీ॥ స్వర్ణ కారక వస్త్ర సర్వశిల్పజ్ఞులే
దేశము వృద్ధికిఁ దెచ్చువారు।
జనుల నెల్లెడలను గనిపెట్టు వారలే
దేశము వృద్ధికిఁ దెచ్చువారు।
వైదిక నైతిక ప్రజ్ఞా ధురీణులే
దేశము వృద్ధికిఁ దెచ్చువారు।
వ్యాపార నౌకకా వ్యాది నిర్ణేతలే
దేశము వృద్ధికిఁ దెచ్చువారు॥

గీ॥ ఇట్టివారలఁ గోట్లకుఁ బుట్టఁజేసి।
వారిచే దేశ మభివృద్ధిఁ బడయఁజేసి।
యుర్వి జనులకు శుభములు నొసఁగుమయ్య।
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ ౩౫

సీ॥ ధర్మ శాస్త్రార్థములు దల క్రిందుగా మాఱె
గుణ కర్మరీతులు గుహలఁ దూరె
ధనరత్నరాసులు తఱిగి యావలఁ జేరె

దాంభిక వేషముల్ • దఱుఁగు మీఱె
ప్రౌఢా వివాహంపు • పద్ధతులే జాఱె
విధవల దుఃఖంబు • వెల్లిబాఱె
శమదమ క్షాంతులు • సత్యశీలము లాఱె
నార్యుల సిద్ధాంత • మటవి గోఱె
గీ॥ ఎన్నియో కష్టముల నీకు • కన్న సుతులు
పొందుచున్నారు వారిని • బోనడంచి
ప్రోవఁజాల [illegible] దయయుంచి • లోకవంద్య
సుగుణ సంభావ్య సర్వేశ • సుప్రకాశ 36

సీ॥ పరఁగ నాయుర్వేద • పద్ధతి గవియును
వస్తు తత్త్వార్థంబుఁ • బడయలేక
గజపుటంబులు దృతుల్ • గాల్చి భస్మంబులు
చేయుచు రుజవోవఁ • జేయలేరు
అరయ నీరమె మందు • ధరణియె యొక మందు
పిసుక దిబ్బలె మందు • కసవు మందు
కొండ నెత్తంబును • నొడయె యొక మందు
మలయ మారుత మొకి • మంచిమందు
గీ॥ జంతువుల రోగములఁ బాపు • జగము నందు
వలయు మందులు భవరోగ • వైద్యుఁడైన
నీవు సులభముగా వీని • నవి సృజించి
యిచ్చి తిక్తౌషధము లెల్ల • నేటికయ్యా
సుగుణ సంభావ్య సర్వేశ • సుప్రకాశ 37

సీ॥ కూరగు బచ్చలి గోంగుర గొబ్బి చెంచెల మెంతి
కూరలు సాగినా కులను దెచ్చి।
మిరపకాయలు నూనె జీవేప యుంగువ
చింతపండుప్పును జేరఁదేసి।
యెల్లుల్లి కొబ్బరి బెల్లము పదునుంచి
రాతి రుబ్బుచు దీర్గవాత నుంచి
పిండముంచును యూరఁ బిండి యొక్కటి జేర్చి
పొట్ట బగులదాని నట్టె మెక్కి
గీ॥ రోగ మే వేళ జెంచి యారోగ్య మొసఁగు
ప్రకృతిగానక పర్వైకు ప్రతిభ నేర్చ
పాపి ననకొనుటిది మా స్వభావమయ్య।
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ। 33

సీ॥ భారత జాతికి భావదాస్యము మాన్ప
నే మహాత్ముఁడు జన్మ మిలను బొందె।
హిందూ మహమ్మదీ యైక్యలు పొంగొట్ట
నే మహాత్ముఁడు జన్మ మిలను బొందె।
పాన పిశాచంబు పాఱఁదోలుటకునై
యే మహాత్ముఁడు జన్మ మిలను బొందె।
పరగ నహింసాఖ్య పద్ధతులను దెల్ప
నే మహాత్ముఁడు జన్మ మిలను బొందె॥
గీ॥ నట్టి గాంధి మహర్షి యం హీనకీర్తి
ప్రవిమలాధ్యాత్మ్మఖని సత్య పాలకుండు

నీవు భక్తులలో మేటి॥ నిర్వికార।
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 39

సీ॥ క్రీస్తు మతంబె బల్ ॥ శ్రేష్ఠమంచని యెడి
క్రైస్తవ సోదరా॥ ఘనుఁడు గాఁడు।
ఇస్లాము సమతంబె ॥ యెక్కుడంచని యెడు
వర మహమ్మదు జాతి॥ నరుఁడు గాని
శాక్తేయమతమె శ॥శాస్త్రీయ మనియెడు
శక్తి పూజను చేయు॥ జనుఁడు గాని
పరగ శైవ మతంబు॥ పరిశుద్ధమని దెల్పు
తనరెడివర లింగ॥ ధారిగాని॥

గీ॥ మాధ్వుఁడైనను మఱియు రా॥ మానుజీయు।
డైన నద్వైతియైనను॥ నాధ్యమైన।
శాంతి రసమును బొందఁగ॥ జాలకున్న।
నిన్నుఁ గాంచుట సున్నయా॥ పన్నరక్ష।
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 40

సీ॥ ప్రజల బిడ్డల రీతి॥ రాణ నేలని వాఁడు
రాజు గాడతఁడు గో॥రాజుగాని।
తలి దండ్రులకుఁ బూజ॥ దనరఁజేయని వాఁడు
కొడుకు గాడతఁడు దుం॥ దుడుకుగాని।
పతి యాజ్ఞలకు మాఱు॥ పలుకుచుండెడియాలు
యాలుగాదది చెడ్డ॥ తేలుగాని।
భార్యకు ద్రోహంబుఁ॥ బరఁగఁ జేసెడివాఁడు
భర్తగాఁడతఁడు సం॥హర్తగాని॥

గీ॥ నిన్ను భూత దయాళుని• పిల్వఁగాను|
దలఁచి యానంద జలధిలో• వెలయు నట్టి
మనుజుఁ డాతఁడు నిక్కపు• దనుజుడయ్యు|
సుగుణ సంభావ్య సర్వేశ• సుప్రకాశ॥ 41

సీ॥ ఎండ కన్నెఱుఁగని• యింతులఁ జెఱనుంచి
నరకుఁడే సౌఖ్య ని•కరము బొందె|
నన్నల రాజ్యంబుఁ• నాక్రమించిన ద్రోహి
యాల సుయోధనుఁడేమి• ఫలము బొందె|
గర్వించి నాపంటి• ఘనుఁడు లేఁడనియెడి
శిశుపు నెంతటి• కాలముండెఁ|
బరుల శ్రేయస్సును• నోర్వని కట్టిడి
బల శిశుపాలుఁడే• ఫలముఁ నొందె॥

గీ॥ గాన దుర్బుద్ధు లనుమాని• మానవుఁడు|
"ఆత్మ వత్సర్వ భూతాని"• యనెడు నీతిఁ|
దెలిసి సౌఖ్యము నొందును, దివ్యచంద|
సుగుణ సంభావ్య సర్వేశ• సుప్రకాశ॥ 42

సీ॥ రామచంద్రునిఁ గన్న• రమణి కౌసల్య యే
భారత మాతకుఁ• బట్టు గొమ్మ|
అభిమన్యుఁ గన్నయా• యతివ సుభద్రయే
ధారుణీపతి కంఠ• హారస్థమణి|
భరతునిఁ గన్నయా• ప్రమద శకుంతల
భూదేవి కింపగు• భూషణంబు|

అర్జుని గన్నయా ♦ యంగన కుంతియే
మేదిని సొమ్ములు ♦ మేలుబంతి।
ఇట్టి సాధ్వీమ తల్లులఁ ♦ బుట్టఁజేసి।
పైఁ దవావని కీర్తిని ♦ బొందఁజేయ।
వయ్య! సజ్జన సన్నుత ♦ యమల చరిత।
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 43

ఘోరాటవులఁ దన్నుఁ ♦ గోరు బోయనిఁగాంచి
దమయంతి యేసీతిఁ ♦ దగ వచించె।
రక్కసి మారాజు చేఁ ♦ జిక్కిత యగుసీత
దశకంఠు కేసీతి ♦ విశద పఱచె।
కీచకు మోహాగ్ని ♦ కీలలు చల్లార్చ
ద్రౌపది యే నీతి ♦ దగ వచించె।
పేరాశ చేఁ దన్నుఁ ♦ జేరఁ గోరు నహుషు
కేరీతి శచి నీతి ♦ నెఱుఁగఁ బల్కె।
గీ॥ ఇట్టినీతి విహారిణుల్ ♦ పుట్టెఁ గాదె।
భరత ఖండంబు ఘనకీర్తి ♦ వడసి నీతి।
నన్య ఖండంబులకుఁ బంపి ♦ మాన్య మగుట।
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 44

సీ॥ తలవంచి పతిసేవఁ ♦ దనరఁజేయని యాలు
యాలు గాదది వెల ♦ యాలుగాని।
పరుసంపు మాటలఁ ♦ బలుకుచుండెడి భార్య
భార్య గాదది దుష్ట ♦ చర్యగాని।

సుఖదుఃఖముల రెంటిఁ జూడకుండిన దార
వార్తగాదది మహా క్రూరగాని|
అతిథి సంతర్పణ మాచరించని జాతు
జాయ గాదది గొప్ప దాయగాని||

గీ|| ఇంటఁ గాలూన నెప్పుడుఁ నిగ గు పోరుఁగు|
టిండ్లు దిరుగుచు పతిమాట నెదను దలఁప
కుంను నా నారినినుఁ గాంచ నోపదయ్య
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ|| 45

సీ|| నిక్కపు లేడీల వెక్కిరించిన రీతి
పక్క పాపటలతో నిక్కువారు|
పసపు కుంకుమ లేల! పనికి రావని వీడి
ఫేసు పౌడరుఁ బూసి వెలయువారు|
చలువ బట్టలకంటె జాకెట్లు గౌనులు
మేలని ధరియించి మెలఁగు వారు|
సీకాయి పొడుమేల చెలువు పోవు నటంచు
బూషిద సబ్బులఁ బూయు వారు

గీ|| చేతి గుడ్డలు ల్యావండ్రు సెంటుబుడ్లు|
వాడు కొనువారు ధనమును పాడుచేసి|
స్వీయ జనులకు ద్రోహము జేయువారు|
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ|| 46

సీ|| క్షేత్రము లెల్లను సేవింపఁ బోనేల
సాగర స్నానంబు సలుపనేల|

నెట్టనచైత్యముల్ గట్టించుటది యేల
చాంద్రాయణంబునుఁ సలుపనేల|
కఠినోపవాసముల్ గావించు టదియేల
యూరక ద్రవ్యము నొసఁగనేల|
కాషాయ వస్త్రముల్ గట్టి తిరుగఁగనేల
సంసారమును వీడి చనఁగనేల||

గీ| ఇంద్రియమ్ముల నిగ్రహించి యొలమితోడ|
జ్ఞాన మయుఁడైన నినుఁగాంచి శరణటంచు|
సాక్షి మాత్రుఁడుగానుంట చాలదేమి|
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ|| 47

సీ|| ఇంద్రియోన్మాదంబు నడఁచేసి నినుఁగాంచి
పరగెడి దినమది పర్వ దినము|
మూసి తొమ్మిది రంధ్రముల నంత నినుఁగాంచి
రాజిల్లు దినమది రామ నవమి|
పంచ కోశంబులఁ బరిమార్చి చిత్ప్రభఁ
గాంచిన దినమె యుగాది దినము|
విషయాదులను వీడి వెస మనంబును నిల్పు
దినమె యేకాదశి యను దినంబు|

గీ|| నిట్టి దట్టిది యనిబుద్ధి నెఱుఁగరాని|
మోక్షపద మందు దినమది ముఖ్య దినము|
మిగులు దినమది దుర్దిన మగును దండ్రి|
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ|| 48

సీ॥ దగచేత నాలుక♦ తడియూర వేగమె
వారికై పరుగిడు♦ వానిఁబోలె।
దావాగ్నిలోఁ బడి♦ దరి గనుంగొనలేక
నలు వైపులను బాఱు♦ నరుని బోలె।
బలు భీతి నెదఁగొల్పు♦ పులినోటఁ బడగఁదా
మిత్రుని గోఱకేడ్చు♦ మృగయుబోలె।
త్రాఁచు బాము గరువ♦ దల కెక్క విషమెల్ల
మాంత్రికుఁ డెందను♦ మనుజుఁ బోలె।

గీ॥ ఆ స్థితిఁగని నిన్నుఁ గనవేంచి♦ యుగ్గలంపు।
జవముతో జన్మకర్మర♦ జ్జువులఁ జెండి।
నీదు చెంతను తాఁజేరు♦నో దయాళు।
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 49

సీ॥ వెఱ్ఱివాఁడని జనుల్♦ వెక్కిరింతురుగాక
జడుఁడంచు దూషింపఁ♦బడునుగాక।
మతిహీనుఁడని తండ్రి♦ మాటలాడును గాక
భార్య యుపేక్షచేఁ బలుకుఁగాక।
కుచ్ఛితుండని బావ♦ కూఁకరించును గాక
చెల్లెలధముఁడని♦ చెప్పుగాక।
దుష్టాత్ముఁడని సఖుల్♦ దొలఁగిపోదురుగాక
తమ్ముఁడు గర్విగఁ♦ దలఁచుఁగాక॥
గీ॥ అందఱిన్ని విధంబుల♦ ననుచునుండ
నీదుభక్తుఁడు వానిని♦ నెమ్మి నోర్చి।

కరము యత్నించి తుదనిను◆ గాంచనయ్య।
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుప్రకాశ॥ 50

సీ॥ ఎవరి ప్రాపక మొంచి◆ యెలమి నాపాండవుల్
కష్టముల్ త్రుటిలోన◆ గడపి నారు।
ఎవరిఁ దిక్కుదలంచి◆ యెలమి త్రిశంకుని
తినయుఁడు రాజ్యము◆ ధారవోసె।
ఎవరి యండఁ దలంచి◆ యెలమి శ్రీరాముఁడు
వారిధి సేతువుఁ◆ బరగఁ గట్టె।
ఎవరి సహాయంబు◆ నెంచి సుత్రాముఁడు
ఘోర వృత్రాసురుఁ◆ గూల నేసె।

గీ॥ వారలందఱు నీభక్త◆ వరులు గాన।
పరమ ప్రీతిని శుభపరం◆ పరలనిచ్చి।
దివ్యకీర్తిని నిల్పితో◆ దేవదేవ।
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుప్రకాశ॥ 51

సీ॥ భక్తుల పాలించు◆ భక్త వత్సలుఁడీవు
నగములలో మేరు◆ నగమ వీవు।
తారకా సమితిలోఁ◆ దనరు చంద్రుఁడ వీవు
అష్ట వసువులలోన◆ నగ్ని వీవు।
వేదంబులందుఋ◆ వేదార్థమవు నీవు
రాజులలో రామ◆రాజ వీవు।
నీతులలో దండ◆ నీతివి నీ వల
విద్యలలో మోక్ష◆ విద్య నీవు॥

గీ॥ జంగమా జంగమాత్మక॥ జగతియందు
తమకు లేదను చోటొకింతయును లేదు
లేదు లేదన్న వారికి॥ లేవు లేవు
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 52

సీ॥ కేతనాంత రరగుడు॥ గరుణాళుడై యుష్మ
యుష్మత్కృపాలవ॥ మొందెనేని
నిర్ధనుండైనను॥ నగకు ధనంబుచే
యుష్మత్కృపాలవ॥ మొందెనేని
బలహీనుడును దివ్య॥ బాహుబలాఢ్యుడౌ
యుష్మత్కృపాలవ॥ మొందెనేని
భిక్షుకుండైనను॥ బృథ్వీశతిలకుడౌ
యుష్మత్కృపాలవ॥ మొందెనేని
గీ॥ అహహ నీ కరుణ మించిన॥ యట్టి విభవ
మరయ నేలోకమున నెందు॥ దొరకదయ్యా
నీకు సామ్యంబు నీవెపో॥ నిర్మలాత్మ
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 53

సీ॥ ఏమి నీ యద్భుత॥ ధీమహిమము దీని
వర్ణింప నవ్వాణి॥వశము తండ్రి
యొక్క చెప్పు పాటవ॥ సకలలోకములందు
బుట్టి శాస్త్రముల, దాన్నెగిట్టుచుండు
నాక నివేశములో నున్న పరిజాలికి
కష్టములు సుఖములు॥ గడచుచుండు

నొక మహూర్తమునందు♦ నొగి దరిద్రుఁడుధని
ధనికుఁడు బీదయై♦ దనరుచుండు॥

గీ॥ అహహా! యిమ్మాడ్కి చిత్రము♦ లహరహంబు
చేయుచుండిన వచ్చు నా♦దాయ మేమి
నీకుఁ దగునయ్య? యీయాట♦ నిర్వికార
సుగుణ సంభావ్యసర్వేశ♦ సుప్రకాశ॥ 54

సీ॥ గుత్తమై నిగనిగల్♦ గుల్కు రేకులగూర్చి
ప్రతి నీచుక ము లేక♦ నతికినావు।
వింత లే చాయల♦ నితితి నెయ్యము లాడ
నునుజాళు వాసగ్గు♦ నునిచినావు
అమధ్య మృదు కేస♦ రాళి సరాళింప
నాధారమును లేక♦ నాటినావు
ముద్దు లొల్కెడు దమ్మ♦ మిద్దెయొక్కటి నుంచి
పూస లందంమున♦ పూడ్చినావు

గీ॥ అహహా! పూవుసకు తూండ్లు నడుగున♦ అలమి కొనగ
అర్కునకు చందమామకు♦ నలరముకువఁ
యబ్జ నిర్మాణ మెటుజేసి♦ తయ్యజెపుమ
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 55

సీ॥ ఆకాశ మద్భుత♦ మైన గుడారంబు
నలరు రంగస్థాన♦ మిలయెల్ల

తెరల్లు ఛాయామరగు• పటికర నికరంబు
ధాత్రి వైచిత్ర్యంబు• ప్రాణిచయము
కట్టి మేళవు గాండ్రు• కామాది షట్కంబు
మించుదీపంబులా• మిహిర విధులు
వైచిత్ర్యమౌ కథా• వైదగ్ధ్యమీ సృష్టి
యజ్ఞానమను రాత్రి• యాపువేళ

గీ॥ గాటమైనట్టి యీ జగ•న్నాటకమును
నడుపుచున్నావు సూత్రధా•రుండవు హౌర
నహహా! నవరస వైచిత్ర్య• మహిమ మెప్ప
సుగుణ సంభావ్య సర్వేశ• సుప్రకాశ॥ 56

సీ॥ ఉన్నతా హర్మ్యము• లుద్యాన వనములు
జల పూర్ణ నదులును• బులినచయము
జలజలమని పారు• సెలయేటి నినదముల్
శుకపిక మాధురీ సుస్వరములు
చిత్రనిష్కుటములు• చిగురు జొంపంబులు
పౌర్ణిమా రాత్రులు• పద్మవనులు
మలయ మారుతములు• జలద బృందంబులు
గజిబిజ యనెడి మ•నజ వితతులు

గీ॥ చూచు చుండెదు యంతటం• జూపుమలచి
కనుల నానంద బాష్పముల్• గ్రిలుచుండ
నిన్నుఁ గనుచుండు సుజ్ఞాని• తన్ను మఱచి
సుగుణ సంభావ్య సర్వేశ• సుప్రకాశ॥ 57

సీ॥ బహు జన్మ సుకృతంపు♦ భాగ్యవశంబున
జ్ఞాన సందృష్టినే♦ జగము కసిన
బ్రహ్మసాగరమునఁ♦ బరగు నీయఖిలమా
లోకములే బుగ్గల♦ వీకఁదోఁచు
పదవులు రెల్లునై♦ యన్ని ఖండంబులు
వబ్జాబులై రయుగి♦వలరు ఘంధ
ప్రాణులబ్ధియందుఁ బరఁగు జలచరములే
శశి సూర్యులును నుడు♦ సమితి మణులు
గీ॥ చూచి చూచియుఁ జూడ్కులఁ♦ జూడ మఱచి
తన్ను మఱచియుఁ దోఁచిన♦ దన్ని మఱచి
క్షీరమున నీరమింబలెఁ♦ జేరునయ్య
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ ౩౮

సీ॥ క్రమ్ము మేఘంబులు♦ గర్జించు నప్పుడు
ఘోరమై వర్షంబు♦ కురియు నపుడు
వెనఁబవమానము♦ విసరి కొట్టిన యప్డు
మించుఁదీవలు మింట♦ మెఱసి నపుడు
మెండుగ నెండలు♦ మీరగాంచిన యప్డు
శారద చంద్రికల్♦ చల్లునపుడు
చల్లని తెమ్మెర♦ సరవి వీచిన యప్డు
పక్షులింపులు గుల్క♦ బల్కునపుడు
గీ॥ నీదు మహిమంబుఁ దిలకించి♦ నిచ్చనలరి
కనుల నానంద బాష్పముల్♦ గారుచుండ

బాగడు చుండును సుజ్ఞాని। నిగమవంద్య
సుగుణ సంభావ్య సర్వేశ। సుప్రకాశ॥ 59

సీ॥ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుఁడవౌ
నీ స్వరూపం బెన్న। నేను దగను
ఆకసంబు శిరమ్ము। యాలసూర్య చంద్రులు
నేత్రద్వయంబుగా। నిలిచి యుండ
దిక్కులు బాహువుల్। దిక్కులి భూమియుఁ
బాతాళ లోకమే। పాదయుగము
తరువులు రోమముల్। గిరులు నెమ్ములుగాను
నిశ్వాస మనిలమై। నెగడుచుండ

గీ॥ పం॥ నలరుఁ జుక్కలు పుష్పహా। రాళి గాఁగ
గుంతలంబులు మబ్బులు। గుములు గాఁగ
వేదబృందము నీవాక్య। వితతిగాఁగ
బరఁగు నీరూపు ప్రాజ్ఞుఁడే। యెఱుఁగుఁ నయ్య
సుగుణ సంభావ్య సర్వేశ। సుప్రకాశ॥ 60

సీ॥ ఆప్యాయముగజల్ది। యంబలి ద్రావియు
సంకటి చిక్కము। చంక జేర్చి
మూపుపై గొంగడి। ముస్తీబుగా వేసి
నాలమందల తోడ। నడవి కేగి
మరల నోగిరంబు। మనసార దిని వెన్న
మధురాంబువుల గ్రోలి। మందగూర్చి

నెల్లగిలారమ్ము లో నెమకులు వేయగ
కొండనత్తము చేరి నిండు ప్రేమ॥

గీ॥ చరణి: పిల్లన గ్రోవిని స్వానము లొల్క
సృష్టి చిత్రము గాంచుచు సొక్కియుండు
గొల్లడే. భూమి పతి మేటి కల్లగాదు
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥

సీ॥ ముద్దుల కోనగూర్చు మురిపెముచే బాలు
రాట లాడెడివిధం బరసి నపుడు
మృగ శాబకంబులు మెక్కి తృణంబులఁ
బరుగులెత్తెడి చంద మరసి నపుడు
పక్షుల గుంపు ప్రభాత వేళలయందు
మించి పల్కుట నాలకించి నపుడు
పచ్చి కసవు మేయఁ బరువడిఁ బాలూర
నంబా! యనుచు ధేను వఱచు నపుడు

గీ॥ ఎవఁడు నీ సృష్టి చిత్రంబు లెంచి పొంగి
కనుల నానంద బాష్పముల్ గార్చి మెచ్చి
నిన్నుఁ బొగడక యుండునే నిర్వికార
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 62

సీ॥ పరదేశమున కేగి పతియింటి కేతేర
సాధ్వి ప్రియునిఁజూచు సంబరమున
పొదుగునఁ బాలూరఁ గదియు దూడకుఁ దాపి

మేను నాకేడి గోవు♦ మెప్పునందు
ఎఱుఁదెచ్చి ముకుపచ్చ♦ లెంకని పిట్టల
కిచ్చెడు పక్షుల♦ మతులయందు
పాల కేడ్చెడి చిన్ని♦ పాపకుఁజన్నిచ్చి
మోదముఁజూపెడి మాత♦ ముద్దులందు

గీ॥ నీదు కరుణా విధంబును♦ కొదువ లేక
జ్ఞాని గనుచుండు నిక్కము♦ జ్ఞాన గమ్య
గర్వదగ్ధులు చూడంగ♦ గలరె తండ్రి
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 63

సీ॥ భువన జాలము లెల్ల♦ బొంగరంబులరీతిఁ
దిప్పెడు నీదివ్య♦ తేజమునకు
నక్షత్ర రాసుల♦ నానాగ్రహంబుల
గనుసన్న నడుపునీ♦ కౌశలమునకు
అఖిల లోకంబుల♦ నంతరాళము నందు
స్థిరముగ నిల్పునీ♦ చెయ్దమునకు
చిత్ర చిత్రముగాను♦ సృజియించి జీవుల
కాహార మొసఁగెడు♦ నమిత కృపకు

గీ॥ వలరి యెవ్వాఁడు నినుఁ గాంచ♦ దలఁప మదిని
నాశఁ బొందడు వాడెపో♦ యమితపాపి
వాని జన్మంబు వమ్మగు♦ వసుధ యందు
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 64

సీ॥ నీ ప్రభ సూర్యుచే నిఖిల జగంబుల
సూక్ష్మాణువుల నెల్లఁ జూపినావు
నీ శాంత మహిమంబు నిందు చంద్రునిచేత
సకల లోకమ్ములఁ జాటినావు
నీ కృపారసమును నాకసంబున నుండి
యమృత వర్షముగాఁగ వనిచినావు
వఱలు గంభీర భావమునకు దీటుగ
జలధుల నందందు నిలిపినావు॥

గీ॥ నీదు కల్యాణ నిలయమీ నిఖిల భువన
జాలమగునందు జిత్రముల్ చాలనుంట
వానిఁగనుఁగొని యానంద వార్ధిఁదేలి
సన్నుతింతురు భక్తులు కన్నతండ్రి
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 65

సీ॥ పగలు రాత్రులయందు జగమును వెలిగించు
సూర్య చంద్రుల మింటఁ జూపినావు
ఆఁకలి దప్పుల యానాట మును మాన్ప
ఫల జలంబులభువి నిలిపినావు
ఇహ పరంబుల రెంట నెనలేని యానంద
మ్మొందఁ శ్రుతి స్మృతు లొసఁగినావు
సుఖ దుఃఖములరుచి చూపి ప్రాణిచయంబు
జగతి నశ్వరమంచుఁ జాటినావు

గీ॥ చం॥ అన్నిటను నుండి బ్రహ్మాండ॥ ముందుఁ బూర్తి
నొంది గుణలక సాక్షివై॥ యొక్క రీతి
సర్వమును జేరిమమెయిఁజూచి॥ సమత వెలయు
నిన్ను నెంతని కొనియాడ॥ నేర్చువాఁడ
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 66

సీ॥ యుష్మత్ప్రతాపంబు॥ గ్రీష్మభానుడు చాటు
శాంత గుణంబు నా॥ శశియె చాటు
నీ దయారసమును॥ నిందు వాఁకలు చాటు
గాంభీర్యమునుఁజాటు॥ గడలి తేఁడు
నీ చిద్విలాస విరా॥ నిఖిల సృష్టియె చాటు
నౌదార్య గుణమునా॥ యవని చాటు
శాశ్వత నమానంబుఁ॥ సర్వంసహాయె చాటు
నిర్వికార గుణంబు॥ నింగిచాటు

గీ॥ నీదు మహిమను జాటు నా॥ నిగమ గణము
నీదు నేర్పును జాటు నీ॥ నిఖిల జగము
సర్వమును నీదు గుణముల॥ జాటునయ్య
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 67

సీ॥ రాతి తోడను గూడి॥ రత్నముండిన యట్లు
పూలలో గంధంబు॥ పుట్టునట్లు
చంద్ర బింబము నందుఁ॥ జంద్రిక యున్నట్లు
చెట్టులోపలఁ జేవ॥ పుట్టునట్లు
తార హారంబున॥ దారముండిన యట్లు

నుదధిలోన రత్నంబు లుండినట్లు
తిలలోనఁ దైలంబు కలసి యుండినయట్లు
దారువు లోనగ్ని దాఁగినట్లు
గీ॥ అఖిల లోకంబు లందుభూతాంతరముల
సాక్షి మాత్రుఁడవై కర్మసాక్షి వగుచు
నిండి యున్నావు నినుఁగాంచ నేర్వనయ్య
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 67

సీ॥ నీకాంతి సన్నిధి నీరేజ మిత్రుఁడు
పురుడింప మిక్కుటగురు వృథాగాదె
నీ దగు కీర్తి సాన్నిధ్యమందున శశి
తెల్లనౌ యద్దప్పు బిల్వ గాదె
నీ కరుణారస నీధము దరిఁ
బరికింప నబ్ధులు పరమె గాదె
నీ ప్రతాపాగ్నితో నెఱపోల్చి చూడఁగ
వహ్ని విస్ఫులింగపు చిహ్నమౌర
గీ॥ ఆది మధ్యాంత రహితుఁడైనట్టి నీదు
దివ్య మంగళ విగ్రహ తేజమెంచు
గాంచి దానిని వర్ణింపఁగలఁడు లెండి
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 69

సీ॥ ఓర్పు స్వాతంత్ర్యంబు నూనట సంభావ్య
మనఁగ ధారుణి సాత్యకి నీచి నావు

శీతోష్ణ మాదుల ♦ చిన్మాత్రమై యుండు
డని పవనంబున ♦ దనిడ నావు
అన్నిటి లోనుండి ♦ యుంట కూడెను నీతి
మిన్న సాక్ష్యము గాఁగ ♦ బన్ని నావు
మాలిన్య మంటక ♦ మనజు లిల్లిండఁగ
నెంచి పన్నని కృప ♦ యుంచి నావు

గీ॥ ఇంత కృపఁజూపు చూపుట ♦ నెంచలేక
తల్లి దండ్రియు గురుఁడంచుఁ ♦ దలఁప లేక
మఱచితిని నిన్ను నన్ను నే ♦ మాఱకుమయ్య
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 70

సీ॥ ఘోర సంసృతి కూ ♦ పారముఁ దరియింపఁ
బల మొసఁగుము భూరి ♦ బల సముద్ర
తుచ్ఛ విషయములఁ ♦ దొలఁగియుంటకుఁగాను
సన్మార్గమును జూపు ♦ సచ్చరిత్ర
సుఖ దుఃఖములు సోక ♦ సుఖిఁ బడకుంటకు
శాంతి మొసఁగుము ♦ శాంతిరూప
బీద సాదలకు దాన ♦ పెన్ఫలం బ్రోదయు
మతి నొసంగు మనంత ♦ క్షితి తలేశ॥

గీ॥ శమము దమము మ ధైర్యంబు ♦ సత్యవాక్కు-
నా కొసంగుము ప్రాచీన ♦ నాథ నాథ
నీవె నాకేదిగడవయ్య ♦ నిర్మలాత్మ
సుగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥

సీ॥ కఠిన చిత్తుండ గాన ♦ కరుణించి వరదయా
దృష్టిని గురిపి శుభ ♦ కోవిద వేద్య
మనమున జీకటి ♦ నంశంబునం బాపి
స్వచ్ఛ కాంతిని నిమ్ము ♦ సౌమ్యమూర్తి
పాప్య దైన్యము చేత ♦ బరుగిడు చిత్తంబు
బట్టి శిక్షింపుము ♦ పాపహార
జీవిత కళడస్సు ♦ చీకాకు పడియెడు
నమ్మాత్మ సిద్ధి నొసంగు ♦ నప్రమేయ
గీ॥ విశ్వగ్రసి సంసార భీకర ♦ కపిన మానుం
జిక్కి వెఱగొందినట్టి ♦ నాచెంత జేరి
తాపకాథ కా జ్ఞానసం ♦ ధానమిమ్ము
మగుణ సంభావ్య సర్వేశ ♦ సుప్రకాశ॥ 72

సీ॥ వేనుక నే నెత్తిన ♦ వేలు లక్షల కోట్ల
జన్మముల్ చెప్పంగ ♦ జాలు నెవండు
మునుపు నే గుడిచిన ♦ చనుబాలు లెక్కింప
నల సముద్రము లెన్ని ♦ యగునో దలంప
వసుధ రేణువు లెల్ల ♦ బ్రస్తరింపగవచ్చు
తల్లిదండ్రుల సంఖ్య ♦ తలంప నగునె
మాఱె నీ జగమును ♦ మాఱిరి రాజులు
నాదు జన్మము మాఱం ♦ లేదు తండ్రి
గీ॥ ఎంతకాలంపు లేదె పెఱవాని ♦ బోలెదలప
నీకు నిది పాడి యౌనె నిగ్రహాత్మ

వేగ నీదయందఁ జేర్పుము వేద వేద్య
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ! 73

సీ॥ సృష్టి సౌభాగ్యంపు శ్రేష్ఠత్వమును జూడ
బంపించితివి నన్నుఁ బరమ కృపను
గాంచితి నీసృష్టి కౌశలంబును దాఁక
జూడ నాకేంతయుఁ జోద్యమయ్యె
నీవు పంపినపని నెఱవేర్చి సన్నిక
నీదరి జేర్పుము నిర్మలాత్మ
వంత కూటప్పుఁబను లెంత యు జేసితి
తీర్చెనా పని నీకుఁ దెలుపు కొనఁగ

గీ॥ నాజ్ఞ యిచ్చిన వచ్చెద నయ్య నీదు
దివ్య దర్శన సంప్రాప్తి దినము కొఱకు
వేచి యున్నాఁడఁ బిల్వుము వేగఁ దండ్రి
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ! 74

సీ॥ ఎన్నెన్ని జన్మములెన్నియో లక్షలు
చూచితిఁ బలు మార్గములు సుర పురంబు
గర్భ దరిద్రుఁడై గను ధనవంతుఁడై
మూఢునై పత్నినై మూల నైతి
చిలువనై చిలుకనై తలఁప నెనుబది నాల్గు
లక్షల జాతులలోన నలి జనించి
అమిత కష్ట సుఖము లనుభవించియు నాటి
జనులకుఁ బూజలు సలిపి నాఁడ

గీ॥ జాతి నాజన్మమేమో తెలుపఁ జాలునయ్య
ఏల్ల యుటు చేసెదవు నన్ను నేలుమయ్య
ఏలకుండిన నిన్విడ జాలనయ్య
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 75

సీ॥ ప్రకృతి శాస్త్రమ్ము చేతఁ బాలించి జ్ఞానము
వల్మీక భవ్యకవి వర్యుకొసి
అభిమన్యునకు శౌర్య మధికంబుగా నిచ్చి
రామకృష్ణుని మాడ్కి రహిఁ జెలంగి
సాందీపునకు జ్ఞాన సామ్రాజ్యము నొసగి
పాతంజలికి యోగ పథముఁ జూపి
త్యాగరాజును గాన ధారేతునిఁగ నుంచి
ప్రహ్లాదునకుఁ జాల భక్తి దేల్చి

గీ॥ అయ్యో! నను వ్యర్థునిగఁ జేసి యాకసమ్మునఁ
దిరుగు శరదభ్రశకలపుఁ గరణి నుంచి
యున్న వాఁడవు కరుణింపుమో మహాత్మ
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 76

సీ॥ రాచకార్యపు వ్యక్తి రాజ్యభారపు శక్తి
బాల గంగాధర తిలకు కిచ్చి
అసమ వాక్పటిమంబు నమల ధీమహిమంబు
శ్రీవివేకానంద సిద్ధున కిడి
పర హితాచరణంబు పరమహా కరుణయుఁ

బరఁగ బుద్ధుని మది - గురియఁ జేసి
సంస్కరణపు భక్తి సాధనాంతరయుక్తి
వీరేశ లింగార్యు విభున కొసఁగి

గీ॥ శ్రీశ! నాకోర్కె గ్రీష్మసరిజ్జలంబు
వలెను నింకఁగఁ జేసితి వరుస యేల
నన్ను విడనాడ ధర్మమా కన్న తండ్రి
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 77

సీ॥ ఎన్ని యుగంబులో నన్ను దూరముఁ జేసి
విడనాడ నీవు నే విడువ నయ్యా
ఏటికి నాదు రేగు దీటుగ దుఃఖంబు
బోనాడి వచ్చితి బ్రోవవయ్యా
హృదయము నీ రేజబు నాడుచున్నది కానఁ
గరుణా రసము చిల్కి కావవయ్యా
మృత్యు సర్పము మెల్ల మ్రింగుచున్నది నన్ను
నీలోనఁ జేర్చియు నేలుమయ్యా

గీ॥ అంధకారపు గర్తంబు నందుఁ జిక్కి
కాయమును దస్సె దివ్యమౌ కాంతి నొసఁగి
నన్ను రక్షింప వయ్యా యాపన్నరక్ష
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 78

సీ॥ వెలి తనులను వీడి వేవేగ నీ చెంతఁ
జేర వతును గాని యూరకుండ

బనిలేని యప్పుడు నిన్నుఁ గాంచుటకు డాకి
గోరు చుండును గాని యూరకుండ
బ్రతి నియమంబు నీ పనియౌని నిన్నుఁజూచు
చుండునుగాని నే నూరకుండ
పాన్పుపై బడి నిన్నుఁ బలవరించుచు నెప్పు
డుండును గాని నే నూరకుండ

గీ॥ పం॥ నామ రాత్రినిఁ గుందెదు నట్టి వేళ
గాని యెప్పుడు నిన్నుఁగొల్వ కేను భోజ
నంబు నైనను జేయను నాదు బంధ
నంబులను ద్రెంచు టెప్పుడు నాథనాథ
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 79

సీ॥ దిన దినంబును మోహమను పాశములఁ ద్రెంపి
నీ సమక్షము నను నిలుప వయ్యా
నిచట కార్యము లెల్ల నెలమి మైఁ జేసితి
నీ సన్నిధిని నన్ను నిలుపవయ్యా
జనసంఘమును బాసి మునిమైన వేళలో
నీ యెదుటను నన్ను నిలుపవయ్యా
అంత్య కాలపు దుఃఖ మనుభవింపక ముందు
నీ ముంగిలను నన్ను నిలుపవయ్యా

గీ॥ ఎట్టి సమయంబు నందు నిం కెట్టి దేశ
మైన నిలచిన గూర్చున్న ననఘ చరిత

త్వన్మహా దివ్య తేజంబు• దరిసి జేర్చ
సుగుణ సంభావ్య సర్వేశ• సుప్రకాశ॥ 50

సీ॥ సురభి నాటక సభా• గుమ్ముఁడన్న దేశంబు
దిరుగుట నీయాజ్ఞ• తెలుఁగుగాదె
హరికథలను జేసి• ధర్మశాప సభలందున
జెప్పుట నీయాజ్ఞ• చేతఁగాదె
భైషజ్య వృత్తిచే• వసుధ బీదల సేవఁ
జేయుట నీయాజ్ఞ• చేతఁగాదె.
అఖిల తత్త్వంబుల• నదరక గురుల సేవ
జేయుట నీయాజ్ఞ• చేతఁగాదె:

గీ॥ అట్టి నీయాజ్ఞ నిజమ్ము• పొందఁగోరి
పూర్వ భవమున నెంతయో• పరవహించి
వచ్చితిని జెంతఁజేర్పు కృ•పామయాత్మ
సుగుణ సంభావ్య సర్వేశ• సుప్రకాశ॥

సీ॥ క్షమచేతనే గదా!• యమిత రాజ్యవైభవాని
పాండవుల్ విరటుని• పాలనుంట
క్షమ చేతనే గదా!• సత్య హరిశ్చంద్రు
డల మాలనికి మేనుఁ• నమ్ముకొనుట
క్షమ చేతనే కదా!• సజ్జనుండగు శిబి
త్యాగాన మాంసమ్ము• దేగ కిడుట
క్షమ చేతనే కదా?• విమలాపగాసుతుం
డాజన్మ బ్రహ్మచ• ర్యంబు గొనుట

గీ॥ క్షమకుసరి పోలు వేఱొకసా ఖ్యంబు గలదె
అమితమౌ క్షమ గలిగిన యాత్మవిదుఁడు
నీదు భక్తాగ్రగణ్యుఁడై నెగడునయ్య
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 82

సీ॥ మానసంబు నిలిచె మార్గ మబ్బునటన్న
నంతలోఁ జలియించి యరుగునేఁడు
మరలఁ దెచ్చిలయించు మార్గముఁ జూపిన
మోసంబుచే నన్నుఁ బాసి వెడలు
కుంభకంబునఁ గట్టి క్రూల్చి వైచిననంత
దెగఁదీసి పర్విడుఁ దెంపుచేత
దివ్య తేజముఁ జూపి తెరువు బంధించిన
పరవశమై లేచి పాఱి పోవు

గీ॥ గాన విడువును పట్టును లేనిదివ్య
రాజయోగంబుచే శ్రద్ధ రాజిలంగ
నభ్యసింపక నినుఁగాంచ నగునె తండ్రి
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 83

సీ॥ వరుస నిత్యానిత్య వస్తు వివేకమి
హాముత్రభోగ నిష్కామితయును
మహితమైనట్టి శమాదిషట్కంబును
తుదను మొదనిము ముక్షుకత యనఁగ
నీ సాధనంబుల నెప్పుడు దప్పక
యాచరించుచు నుండు నతఁడు వేగ

గురు సన్నిధికి భక్తి◆ నరిగి యాత్మానాత్మ
మును విచారించెడు◆ ఘనుఁడుగాని

గీ॥ తావక ధ్యాన నిర్మల◆ తత్త్వదృష్టి
బడసి నినుఁ గాంచి ధన్యతఁ◆ బడయునయ్య
చపలుఁడెరుఁగునె నెప్డు ప్రా◆చీన పురుష
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుపర్తికాళ॥

సీ॥ చర్చింప జననాది◆ షడ్వికారములచే
నుడివడు దేహంబు◆ స్థూలమండ్రు
పదియు నేడింద్రియ◆ ప్రాణపంచకమైలింగ
దేహంబు సూక్ష్మమౌ◆ దేహమండ్రు
అజ్ఞాన మీరెంటి◆ కాధారమై యాత్మ
నైక్య మందిన కార◆ణాఖ్యఁదనరు
మూఁడవస్థలచేత◆ ముడివడు చుండు నీ
మూఁడు దేహంబుల◆ జాడ నెఱిఁగి

గీ॥ ఏది వెలుఁగొందు శుద్ధమై◆ యేకరీతి
నట్టి చిన్మాత్రుఁడైన ని◆న్ననిశ మీశ
తెలియుటే మోక్ష మందురో◆ దేవదేవ
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుపర్తికాళ॥ 85

సీ॥ ఉర్వి శోణిత శుక్ల◆ యుక్త్యుద్భవంబయి
యన్నకోశమగు నా◆హారముననను
పంచ ప్రాణములు కర్మ◆ పంచేంద్రియంబుల

కూడి కర్మను ప్రాణ॰ కోశమందు
జ్ఞానేంద్రియము లైదు॰ ఘన మనం బొక్కటి
కూడి మనోమయ॰ కోశమంద్రు
ఎంచ బుద్ధియు జ్ఞాన॰ పంచేంద్రి యుంబివి
జ్ఞాన కోశంబని॰ జ్ఞాను లంద్రు
అరయ నంతిశకర॰ణానంద మోద ప్రి
యాజ్ఞాన కోశము॰ లనఁగ నైదు॥
గీ॥ కోశముల నెల్లకాలము॰ గోరి యరసి
యోగి యవస్థలఁ జూచుచు॰ నొక్కరీతి
సాక్షిగానుంట ప్రత్యక్ష॰ మోక్షమందు
సుగుణ సంభావ్య సర్వేశ॰ సుప్రకాశ॥ 86
సీ॥ షట్చక్ర రీతులఁ॰ జర్చించి తనలోన
పంచ ముద్రల భావ॰ మెంచి దెలసి
తారక సిద్ధుఁడై॰ తలఁపు శుద్ధము చేసి
సాంఖ్య శాస్త్రార్థంబు॰ చక్క నెఱిఁగి
వర పతంజలి సూత్ర॰ పద్ధతులను నేర్చి
దండకాన్వయ రీతిఁ॰ దగ నెఱింగి
యజవగా యాత్రీర, హస్యంబు తెలసియు
లంబికా యోగ సం॰ లక్ష్య మెఱిఁగి
గీ॥ చేసిచేయని చేయక॰ చేయుచున్న
దివ్య నమనస్క సిద్ధుఁడై॰ తేజరిల్లి
జ్ఞాని నీసత్య రూపులోఁ॰ గలయునయ్య
సుగుణ సంభావ్య సర్వేశ॰ సుప్రకాశ॥ 87

సీ॥ అన్నిటిలో బ్రహ్మ♦ మరసి యుంటయె మదరా
 బహనయుంచుట యమం♦ బనఁగఁ బరగు
తన శక్యమై తోఁచు♦ దాని స్పృశింపక
 నెగడుటయే యిల♦ నియమ మండ్రు
విశ్వంబు చిత్తంబు♦ వెస నెఱింగి యుపేక్ష
 వహించుటయె యేకాంగ♦ మహిమ యండ్రు
మనసు వాక్కులకునుఁ♦ గనరాని యోగంబు
 మౌన విధి విధాన♦ మార్గ మండ్రు॥

గీ॥ ఇట్టి కడు సూక్ష్మ యోగంబు♦ లెట్టో గుఱుని
దయ నెఱింగి భవాంబుధి♦ దాటి తాను
నిత్య సుఖ మందు సుజ్ఞాని♦ నిహమునందు
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ ౮౮

సీ॥ స్వాంత మన్య పదార్థ♦ సమతి బ్రహ్మంబని
 యెఱుఁగ ప్రాణాయామ♦ పరణియండ్రు
శివమయ మాత్మఁగఁ జూచి♦ వెసమనంబును బుద్ధి
 నెనయఁ బ్రత్యాహార♦ మనఁగఁ బరఁగు
సందేహించూచిన♦ నాదు బ్రహ్మంబుగాఁ
 చుట ధారణయను పే♦రిటఁ జెలంగు
ఏను బ్రహ్మంబని♦ యెఱిఁగి సద్వృత్తిని
 మొనసియుండుట ధ్యాన♦మనఁగఁ బరఁగు
గీ॥ నిటి గుహ్యార్థ సూక్ష్మంబు♦ లెఱుఁగు యోగి
వీని సన్నియమస్థలి♦ వేగ నడిపి

కర్మ జేసినను చేతఁజుం నిర్మలాత్మ
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ! 89

సీ॥ ఆద్యంతములు లేని యట్టి నిండిన వస్తు
వరయ నిజనమని యనుచు నుంద్రు
ఎందు గృత కృత్యులై యుందురో విబుధులు
నది ప్రసిద్ధాసనం బనఁగ బరఁగు
ఏ స్థలంబునఁ జిత్త మేక రీతిగనుండు
నదియె గదా మూల మనఁగఁ బరఁగు
ఏదృష్టిచే జగం బెల్ల బ్రహ్మము దోఁచు
నది రాజయోగంబటంచు బుధులు

గీ॥ ఇట్టి స్పృహనైన యోగంబుఁ జెట్టఁబట్టి
నీట మునిఁగిన భాండంపు సాటిగాను
యోగి చరియించుచుండును యోగివంద్య
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ! 90

సీ॥ పడవలోఁ గూర్చుండి పయనంబుఁ జేసిన
బయటి వెల్ల నడుచు పగిదిఁ దోఁచు
శారద చంద్రికా సమతి గాంచిన పైశ్య
గదునకు బంగరు కరణి దోఁచు
కొఱవి గిఱ్ఱునఁ ద్రిప్ప కొలఁదిని వట్రువై
సూర్య మండలగతి సొబగు తోఁచు
కంటి కద్దములిడ కాంచిన సూక్ష్మ వ
వస్తువెల్ల గొప్పగఁ దోఁచుచుండు

గీ॥ నటులె యజ్ఞాన వశమున • నాత్మ నెఱచి
తను వటంచును మూఢుండు • దలఁచు దాను
ప్రత్యగుండని గన లేక • సత్యరూప
సుగుణ సంభావ్య సర్వేశ • సుప్రకాశ॥ 91

సీ॥ ఒనర దేహంబును • నొక రథంబుగఁ జేసి
కరణంబులను దురంగములఁ జేసి
మించు చిత్తంబును • మేలు కళ్ళెముఁ జేసి
బుద్ధిని సారథిఁ బోలెఁ జేసి
యీ యహంకారంబు • నిరుసునుగాఁ జేసి
విశ్వాసములు చక్ర • విధిగఁ జేసి
చటుల సుషుమ్నను • చబుకునుగాఁ జేసి
రథికుఁడై లోపల • ప్రాణనుండి

గీ॥ రాజయోగంపు నడి వీధి • రథము విడచి
ధూర్త మైనట్టి సంసార • గర్త మడఁచు
బడసి నినుఁ గాంచు యోగియు • పరమ పురుష
సుగుణ సంభావ్య సర్వేశ • సుప్రకాశ॥ 92

సీ॥ హాయిగ గంధర్వ • హర్మ్య నీచెడివేళ
ప్రజ పరవశముగ • పగది గాను
క్రొక్కారు మబ్బులు • మ్రోగు చుండిన కేకి
పురివిచ్చి యాడెడి • కరణి గాను
లేమావి చిగురుల • లెక్క మీఱఁగ మెక్కి

పాడెడి కోకిల◆ వసువుగాను
వేణు గాన రసంబు◆ వీనుల సోకిన
బరవశింపగు గోవు◆ సరణిగాను

సీ॥ అమల సుజ్ఞాని విన్యాసంబ◆ యునవ రతము
నిశ్చ లానంద సంపూర్ణ◆ నీరరాశి
దేలి జగమును మఱచునో◆ దివ్యరూప
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుప్రకాశ॥ 93

సీ॥ తమమి విషయంబుల◆ నంటరాదని గదా
సూర్య రశ్మిని సాక్షి◆ జూపినావు
సుఖ దుఃఖముల రెంటి◆ జూడ నశ్వరమని
శుభ్ర గాను సాక్షిగఁ జూపినావు
కవి హృదయము చాల◆ గంభీర మనిగదా
యుదధిని సాక్షిగ◆ నుంచినావు
మాని లక్ష్యంబును◆ మానరాదని కదా
సాక్షిగ గుఱికానిఁ◆ జాటినావు

గీ। నీదు సృష్టిని నీవస్తు◆ నిచయములను
జనులు ధర్మంబులను నేర్చు◆ కొనుటకవని
దేశికుల రీతిఁజేసితే◆ దేవ దేవ
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుప్రకాశ॥ 94

సీ॥ చర్చింప నాటక◆ శాలదేహముఁ జేసి
హృదయ రంగస్థాన◆ మేర్పఱించి

వృత్తి బుద్ధుల నాట పెద్ద నటులఁ జేసి
పరఁగు సంకల్పంబు◆ తెరవ జేసి
దివురు కూటస్థుని◆ దీపముగా జేసి
కామాదులను మేళ◆ గాండ్ర జేసి
ఏచుపింద్రి యాములఁ◆ జూచు వారిగఁ జేసి
కథ దేవి మహిమము◆ గాఁగఁ జేసి

గీ॥ స్వప్నమందాటఁ జూపుచు◆ సక్రమముగ
సూత్ర ధారుడవై సాక్షి◆ మాత్రుడుగను
నాట లాడింతు వాడవు◆ వఖిలరూప
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుప్రకాశ॥ 95

సీ॥ అఖిల బ్రహ్మాండము◆ నావరించిన నీకు
గుడి గట్టు నంతటి◆ వెడఁగె వాడు
"నామ రూపక్రియల్" నహి◆యని యుంశనిక
విగ్రహంబుగ నెంచు◆ వెట్టి యెవఁడు
గుణ ధర్మి ధర్మంబుఁ◆ గూడకుండి నిన్ను
గుణియంచుఁ బొగడెడి◆ కుమతి యెవఁడు
నిగమంబులఁ జివర◆ నిలచియుండెడి నీకు
నుత్సవంబులఁ జేయు◆ నోగెవండు

గీ॥ నీమహాదివ్య తేజంబు◆ నెగడుచుండ
నాఁడు నీభక్తుడగు పార్థు◆ నకు నొసంగి
వట్టి, జ్ఞానేక్షణంబును◆ వలర నిచ్చి
వీరి దుర్బుద్ధి భావము◆ పరమపురుష
సుగుణ సంభావ్య సర్వేశ◆ సుప్రకాశ 96

॥ పగటి రేయిని గుంచెం బట్టక చిత్రముల్
గాలి వ్రాసెడి చిత్ర కారుఁడెవఁడు
బలు రంగులఁ బరఁగు పలు పుష్పతతులను
మహి సృజించిన చోటమాలి యెవఁడు
నిర్జనాటవులందు నీటి ఘట్టులనుంచి
దాహ బాధను దీర్చు దాత యెవడు
అజగరంబు నోటి కన్న మొసఁగుచు
పాలించు చున్నట్టి ప్రభుఁడెవండు
గీ॥ నాదు వ్యాత్తశ్రోత్రులకు వ్యాదు నాదమొదవ
సొంపు మీఱఁగ మోగించు సుభగుఁ డెవఁడు
అట్టి ప్రభు చిత్ప్రకాశంబు నాశ్రయింతు
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 97

సీ॥ సొంపుగ మది పరిశుద్ధిగాంచితినయ్య
యెప్పుడింక వసియింప నీవు
తలఁపున సత్కృతముల్ తోలఁగఁ ద్రోసితినయ్య
యెప్పుడిందున వసియింప నీవు
దుర్గర్వమును మదిఁ దుంచి వేసితినయ్య
యెప్పుడిందున వసియింప నీవు
విషయ వల్లుల నెల్ల విరచి వైచితినయ్య
యెప్పుడిందున వసియింప నీవు
గీ॥ బుద్ధి దీపంబు వెలిఁగించి మొసఁగినాను
చిత్తమను పాన్పు నీకును సిద్ధమయ్యె

విశ్రమించుము నాతండ్రి విశ్రమింపు
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ ౯౮

సీ॥ అజ్ఞాన తిమిరంబు నణంచినే నీకునా
మతిగేహమందు స్వాగత మొసంగి
ప్రవిమల ధ్యానార్ఘ్య పాద్యములను నిచ్చి
యాయాస మంతయు నపన యించి
వైరాగ్య దీపంబు వర్ధిల వెల్గించి
భక్తియు శ్రద్ధయు బ్రబలఁ జేసి
పూని యహింసాది పుష్పములను గూర్చి
పూనిక మీఱుచు నుండఁ బూజ సల్పి

గీ॥ పూని యుపరతి దర్భ తాంబూల మొసఁగి
నరజలిని జేసి జ్ఞానాగ్ని నంత తెలిచి
ప్రకృతుల నొసర్చు నైక్య సంప్రాప్తి గొలుపు
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ ౯౯

సీ॥ ఎట్టికాలంబైన నేవేళలందైన
యింటనైనను వీధి నెంటనైన
గ్రామాంతరంబైన ఘన విపినంబైన
నీటనైనను మఱి వీటనైన
ఆటపాటల నైన నధిక వ్యాధులనైన
మాటలాడుచునైన మౌనమైన
నిర్వికల్ప సమాధి నిష్ఠలయందైన
సవికల్పక సమాధి సమయమైన

గీ॥ అమల సుజ్ఞాని స్థూలదే॥హంబు విడిచి
భావనాతీతకైవల్య॥పదవిఁ జేరి
నీటిలో నుప్పు కరఁగిన॥ దీటుగాను
చెదరకుండును నీవేళ॥ జగదధిష్ఠ
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 100

సీ॥ ఈ జగం బొకదిన॥ మెంచఁగ బ్రళయాన
కంధి నడుసు వలెఁ॥ గఱఁగిపోవు
ఈ భానుఁ డొక దిన॥ మెంచ తేజంబింక
చక్రలబులవలెఁ గ్రింద॥ జారి పడును
ఈ వహ్ని నొక దిన॥ మెంచఁ వేడిమియీఁడి
చప్పన జ్వాలలు॥ చల్లఁ బడును
ఈ గాలి యొక దిన॥ మెంచఁగతిని వీడి
యాకాశ నిలయమం॥ దైక్య మగును

గీ॥ కాని జ్ఞానాగ్నిచే మేనిఁ॥ గాల్చి వైచి
నిన్నుఁ గలసిన యాభక్తుఁ॥ డెన్నియుగము
లైన నిల కడగా నుండు॥ ధ్యానగమ్య
సుగుణ సంభావ్య సర్వేశ॥ సుప్రకాశ॥ 101

సీ॥ ఏ వికారము లేక॥ యెందుఁ దానంటక
తాఁజేయు పనులందుఁ॥ దగులుకొనక
తైల ధారనుఁబోలి॥ దఱుగకయొక రీతి
"ససి" పదంబునఁ జేరి॥ యాత్మ విదుఁడు
నిలచినఁ గూర్చున్న॥ నలరఁబల్కుచు నున్న

పనుల్లను జేసినఁ♦ బాడియున్న
నేసాధనము లేక♦ యేమియుఁ దలఁపక
శుద్ధుఁడై సంపూర్ణ♦ సిద్ధుఁడగుచు
గీ॥ నమలసుజ్ఞాని తానిట్టు♦లమరియుండి
యూహాలకు మాటలకు నంది♦ యుండ నట్టి
యమృతపద మొంది సుఖియించు♦ నఖిల రూప
సుగుణ సంభావ్య సర్వేశ, సుప్రకాశ॥ 102

సీ॥ అందమై మిగుల నా♦నంద కరంబునై
వంద్యమై మోక్ష సం♦బంధ మగుచు
దివ్యమై జ్ఞాన సం♦భావ్యమై మునిజన
సేవ్యమై సజ్జన♦ స్తవ్యమగుచు
సారమై బుధజనా♦ ధారమై చిరచిదా
కారమై సంసార♦ దూరమగుచు
నిత్యమై బ్రహ్మాండ♦ కృత్యమై యోగీంద్ర
స్తుత్యమై యాధార♦ సత్య మగుచు
గీ॥ పలుకులకు నూహలకుఁ గాని♦ తెలియ బడక
నిష్కలంక విధంబునై♦ నిర్వికార
మైన నీరూపుఁ జూతు మో♦ యప్రమేయ
సుగుణ సంభావ్య సర్వేశ♦ సుప్రకాశ॥ 103

సీ॥ షడ్రసంబుల రుచిఁ♦ జవిజూచు నాల్కకు
నరయ తెలంబించు♦ కఁటనట్లు

నీటఁ బద్మదళంబు నిలిచియుండియు దాని
  తడియంటకేయుండ గలనట్లు
బురదలోఁ గుమ్మరపురుగు పాటాడుచు
  పంకిలంబును మేనఁబడయ నట్లు
కలుగుండ లోన నాకసము నిండియు దాని
  కావంత మైలయు నంటనట్లు
గీ॥ అమల సుజ్ఞాని సంసారమందె యుండి
కర్మములఁజేసి చేయని కరణినుండి
యెందునంటక నీ ధ్యానమునె నిలచు
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 104

సీ॥ పొదువు నిండుగ పాలు పొదలుచు నుండియు
  పిదుదు గ్రోలునె దూడ పశువుగాను
పూల సన్నిధి పేడపురుగుండినను దాని
  మధువు ద్రావునె తేఁటి విధముగాను
నారికేళఫలమ్ము నాశ్రయించిన కోతి
  దినునె లో జిగురును మనుజు రీతి
శరదిందు చంద్రికా పరచితి యంధుఁడు
  నెఱుఁగునే మంచి కన్నుజేఁగి యట్లు
గీ॥ శుద్ధ చిన్మాత్రమా నిన్ను శుభదమైన
సురచిదానంద సమనస్కు పరచితుండు
నెఱుఁగునే గాని! యితరులు నెఱుఁగుటెట్లు
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ॥ 106

సీ. ప్రాచీన విజ్ఞాన ◆ పద్ధతులను నేర్చి
శిల్ప శాస్త్రజ్ఞులు ◆ చెలఁగుచుండ
సకల సస్యాఢ్యయై ◆ సంపదాకరమునై
భారత మాతయుఁ ◆ బరఁగుచుండ
ప్రజలు రాజులు భేద ◆ భావంబులను వీడి
యన్యోన్య మైత్రిచే ◆ నలరుచుండ
క్షామాది బాధలఁ ◆ గనకుండఁగ జనుల్
నిత్య సంతుష్టులై ◆ నెగడుచుండ
గీ. ధైర్యమును శౌర్య శూరత ◆ ధర్మ దృష్టి
గలిగి సత్యంబు వీడక ◆ కలిత భక్తి
మిమ్ముఁ బూజించు భాగ్యము ◆ నిమ్ము తండ్రి
సుగుణ సంభావ్య సర్వేశ ◆ సుప్రకాశ॥

సీ. తేనె సోనల జిల్కు ◆ తియ్యతి కావ్యంబు
విరచింప తిక్కన ◆ ప్రెగడగాను
పూలచెండ్లగఁ జల్లు ◆ లీల పద్యంబుల
రచియింప పోతన ◆ రాజుగాను
ముద్దు పల్కుల గను ◆ లూర్మత లెత్తినరీతి
పల్కంగ ముక్కు తి ◆ మ్మన్న గాను
స్వాదు ద్రాక్షారసా ◆ స్వాదన మైనట్లు
నడువంగ పెద్దనా ◆ ర్యుఁడను గాను
గీ. అమృతరస సత్కవితల వరలె ◆ నలర జెప్ప
ఆంధ్రవాల్మీకి సుబ్బరా ◆ యుండ గాను

శక్తిహీనుఁడఁ గైకొమ్ము శస్త్రరూప
సుగుణ సంభావ్య సర్వేశ సుప్రకాశ।

సీ॥ నిగమంబులే నిన్నుఁ బొగడఁజాలక యున్న
నే నెట్లు కొనియాడ నేర్తునయ్య
బల్లు మాటలు కొన్ని జత గూర్చి చేసిన
శతసంఖ్యపై నష్ట సంఖ్యగలుగు
పద్యపుష్పాంజలి భక్తిమై నర్పింతు
పరిశుద్ధ మతిఁ గైకొమ్ము భవ్యచరిత
దయయుంచి భక్త బృందములోన కడపటి
వానిగా ననుఁజూడు దీన నాథ

గీ॥ తిలఁపవనను ధర్మపర సుబ్బ దాసటంద్రు
చేతలై నంతమాత్రము చేసియున్న
సీస శతకము వర్ధిల్ల జేయవయ్య
సుగుణసంభావ్య సర్వేశ సుప్రకాశ।
శాన్తిః, శాన్తిః, శాన్తిః 108

సంపూర్ణము.



ఈ గ్రంథము వలయువారలు

మ॥ రా॥ గోరంట్ల వెంకటసుబ్బయ్యశాస్త్రి

గారివద్దగాని లేక

గ్రంథకర్త వద్దగాని దొరకును

ధర్మవరము

అనంతపురం జిల్లా

Priented at the Pinakini Press, Anantapur.

13660